ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మహబూబ్‌నగర్

20

బుధవారం 3 జనవరి 2018

ఉష్ణోగ్రత । గరిష్ఠం 31.0 । కనిష్ఠం 18.0





మహబూబ్‌నగర్ మండలం పాలకొండ వద్ద నడుస్తున్న బోరు

ఆంధ్రజ్యోతి పరిశీలన

నిరంతరంపై.. ఆందోళన


- 24 గంటల కరెంటు సరఫరాపై రైతుల విముఖత
- ఆందోళనకు కారణమవుతున్న ఆటోమెటిక్ స్టార్టర్లు
- వాటిని తొలగించేలా అవగాహన కల్పించని యంత్రాంగం
- వృథా అవుతున్న నీరు
- నాణ్యమైన 12 గంటల సరఫరా చాలనే అభిప్రాయాలు
- ఏబీఎన్ -ఆంధ్రజ్యోతి, ఆంధ్రజ్యోతి క్షేత్రస్థాయి పరిశీలన

10,11



మహబూబ్‌నగర్ మండలం పాలకొండ వద్ద వృథాగా పోతున్న బోరు నీరు

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం. ఈ గొప్పదనాన్ని రైతులకు వివరించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందింది. ప్రతిబంధకంగా మారిన ఆటోమెటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకునేలా అన్నదాతను సమాయత్తం చేయకపోవడంతో పంపు సెట్లు నిర్విరామంగా నడిచి, భూగర్భజలాలు వృథా అవుతున్నాయి. అంతిమంగా రైతులు 24 గంటల సరఫరా వద్దని, పగటిపూట నాణ్యమైన 12 గంటల సరఫరా ముద్దని అంటున్నారు. 24 గంటల సరఫరా ప్రారంభమైన నేపథ్యంలో క్షేత్ర పరిస్థితిపై ఏబీఎన్ -ఆంధ్రజ్యోతి, ఆంధ్రజ్యోతి పరిశీలనాత్మక కథనం..



బోరుకు ఏర్పాటు చేసిన ఆటో మెటిక్ స్టార్టర్

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి



నాలుగు రోజులు..

రూ.22.70 కోట్లు

- డిసెంబర్ చివరిలో అధిక అమ్మకాలు
- మూడు నెలల్లో రూ.366.18 కోట్ల విక్రయాలు
- గతేడాది కన్నా రూ. 67.78 కోట్లు అధికం
- డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నా ఆగని సేల్స్
- నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ గదులు.. జోరుగా బెల్ట్ దుకాణాలు

10,11

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. ఎక్సైజ్ శాఖకు కాసులు కురిపిస్తోంది. ఏటా విక్రయాలు పెరుగుతూనే ఉన్నాయి. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నా.. బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నా.. ధరలు పెరిగినా అమ్మకాలు తగ్గడం లేదు. జిల్లాలో గతేడాదికన్నా ఈ సారి మద్యం విక్రయాలు అధికమయ్యాయి. ఊరూరా వెలిసిన బెల్ట్ దుకాణాల వల్లే ఈ వ్యాపారం పుంజుకుంటోంది.

- మహబూబ్‌నగర్

టీఎల్‌ఎం నిధులకు మోక్షం

- 1,359 పాఠశాలలకు రూ.23,22,500 నిధులు
- బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ
- ఒక్కో ఉపాధ్యాయుడికి రూ.500 కేటాయింపు
- నాలుగేళ్ల తర్వాత నిధులు విడుదల

3



జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం



జేసీ శివకుమార్ నాయుడు

జేసీ బదిలీ

- ప్లానింగ్ బోర్డు కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు

3

కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత కిట్లు

3

- మూడు నెలలకు సంబంధించి 15 వస్తువులు



కిట్‌లో ఉండే వస్తువులు

కోతల మిషన్ రేఫర్

- తీరుతున్న కూలీల కొరత
- ట్రాక్టర్‌కు బిగించుకునే వెసులుబాటు

కొత్త యంత్రం

నారాయణపేట, జనవరి 2 : రేఫర్ అనే కోత మిషన్ పంజాబ్‌లో కొన్నేళ్లుగా విని యోగంలో ఉన్నా మన ప్రాంతానికి మాత్రం కొత్తదే అని చెప్పవచ్చు. ఇటీవలే మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటకు చెందిన రైతు చెన్నారెడ్డి ఈ కొత్త యంత్రాన్ని దిగుమతి చేసుకున్నాడు. కూలీల కొరతను అధిగమించేందుకు ఇది ఎంతో ఉపయో గపడుతుందని ఆయన అంటున్నాడు. దీని పనితీరు ఎలాగో ఓసారి పరిశీలిద్దాం.. ఈ యంత్రాన్ని ట్రాక్టర్‌కు బిగించు కునేందుకు అనువుగా తయారు చేశారు. ట్రాక్టర్ ముందు భాగంలో బిగించి పంటలను కోస్తారు. గంటకు నాల్గు లీటర్ల డీజిల్ ట్రాక్టర్‌కు అవసరం పడుతుంది. ఈ యంత్రం ఖరీదు రూ.54వేలు. పంజాబ్ నుంచి దిగుమతి కోసం రూ.11వేలు, బిగింపునకు రూ.5వేలు ఇలా మొత్తం లెక్కేస్తే రూ. 70వేలు అవుతుంది. ప్రధానంగా జొన్న, కంది, వరి, గోదుమ పంటలతో పాటు పశుగ్రాసం కోసేందుకు ఈ యంత్రం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.



కంది పంటను కోస్తున్న రేఫర్ యంత్రం



సిరులు కురిపిస్తున్న
శ్రీవరి సాగు

- తక్కువ నీటి వాడకంతో అధిక దిగుబడి
- పంటపై పెట్టుబడి కూడా తక్కువే..
- మక్కువ చూపుతున్న రైతులు

జడ్చర్ల,జనవరి 2 : శ్రీవరిసాగుతో రైతులు లాభాలు గడిస్తున్నారు. తక్కువ నీరు.. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 1980 దశకంలో మెడగాస్కర్ శ్రీవరి సాగుకు శ్రీకారం చుట్టారు. అనంతరం చైనా, ఇండోనేషియా, కంబోడియా, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంకతో పాటు భారతదేశంలో ముఖ్యంగా తెలుగురాష్ట్రాలలో ఈ పద్ధతితో వరిసాగు చేయడం మొదలుపెట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మల్లెబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన రఘునాథ్ రెడ్డి, ఆయన కుమారుడు కిరణ్‌లు శ్రీవరిసాగుతో 3 ఎకరాలలో వరి పంట సాగు చేసి సుమారు వంద బస్తాల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో ఎకరం వరి పంటకు సుమారు 20 కిలోల విత్తనం అవసరం అవుతోంది. అదే శ్రీవరి పద్ధతిలో ఎకరాకు కేవలం కేవలం 2 కిలోల విత్తనం సరిపోతుంది. అంతేకాక రసాయన ఎరువులు, పురుగుమందుల ఖర్చు సైతం తక్కువ ఉంటుంది. వరి పైరు సహజంగా పెరగడానికి దోహదపడుతుంది.



మల్లెబోయిన్‌పల్లి వద్ద శ్రీవరిపద్ధతిలో సాగు చేస్తున్న వరిపంట



మల్లెబోయిన్‌పల్లిలో శ్రీవరిపద్ధతితో సాగును పరిశీలిస్తున్న ఏడీఏ, ఏఈఓలు(ఫైల్)

వంద బస్తాల వరి దిగుబడి సాధించా



శ్రీవరిపద్ధతితో వరిపంటను 3 ఎకరాలలో సాగు చేసా. తొలిదశలో కొంత రసాయన ఎరువులను వినియోగించా. అనంతరం పేడ ఎరువును వినియోగించా. ఎకరాకు 6 వేల నుంచి 7 వేల రూపాయల ఖర్చు వచ్చింది. 3 ఎకరాల సాగుతో వంద బస్తాల వరిపంట దిగుబడి వచ్చింది.

- రఘునాథ్‌రెడ్డి, రైతు, మల్లెబోయిన్‌పల్లి

రైతుకు ఎంతో లాభం



శ్రీవరిపద్ధతిలో వరిపంట సాగుచేస్తే రైతుకు ఎంతో లాభంచేకూరుతున్న. తక్కువ నీటి వినియోగంతో పాటు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు. గతంలో మండలంలో ఎంతో మంది రైతులు శ్రీవరి పద్ధతిని పాటించి వరి పంట సాగు చేసిన రైతులు ఇటీవల శ్రీవరిపద్ధతితో తక్కువ మంది పాటిస్తున్నారు.

- నిషాంత్, మండల వ్యవసాయశాఖ అధికారి

శ్రీపద్ధతిలో పాటించాల్సిన యాజమన్య పద్ధతులు

- 8 నుంచి 12 రోజుల వయస్సుగల రెండు ఆకుల నారును మాత్రమే నాటాలి. అప్పుడే అధిక సంఖ్యలో పిలకలు రావడంతో పాటు వేర్లు బాగా వ్యాప్తిచెందుతాయి.
- నారుమడి నుంచి మొక్కను జాగ్రత్తగా వేరు, బురద, గింజతో సహ నారు నాటడానికి సిద్ధం చేసుకున్న పొలంలో పైపైన నొక్కి పెట్టాలి. లోతుగా నాటకూడదు.
- నారును మొక్క మొక్కకు, సాలు సాలుకు 25 సెంటీమీటర్ల దూరం ఉండేలా నాటాలి.
- భూసారం అధికంగా ఉన్న నేలల్లో ఇంకా ఎడంగా నాటాలి.
- పొలం తడిగా ఉండేలా చూసుకోవాలి,కానీ పొలంలో నీరు నిలవకుండా చూడాలి. మధ్య, మధ్యలో పొలం ఆరితే నీరు పెడుతూఉండాలి.
- నారు నాటిన 10రోజులకు ఒకసారి, అనంతరం 10 రోజుల వ్యవధిలో మరో మూడు పర్యాయాలు రోటరీ/ కోనో వీడర్‌తో నేలను కదిలిస్తే, కలుపు మొక్కలు నేలలో కలిసిపోతాయి.
- ఈ ప్రక్రియ నిర్వహించే సందర్భంలో హెక్టారుకు 1 టన్ను పచ్చిరొట్ట భూమికి అందడంతో పాటు వేరుకు బాగా ఆక్సిజన్ అందుతుంది. దీంతో సూక్ష్మక్రిములు అభివృద్ధి చెంది నత్రజని స్థిరీకరిస్తాయి. అలాగే పంట దిగుబడిలో హెక్టారుకు 2 టన్నులు అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది.
- సేంద్రీయ ఎరువులు వాడి భూసారం పెంచాలి. ప్రస్తుత పరిస్థితుల్లో పైరుకు తొలిదశలో రసాయన ఎరువులను సైతం వినియోగించవచ్చు. అనంతరం సేంద్రీయ ఎరువులు వినియోగం పెంచి, రసాయన ఎరువులను తగ్గించాలి.
- శ్రీవరి పద్ధతిలో 8 నుంచి 12 రోజుల నారు నాటడంతో వేర్లు బాగా వృద్ధిచెంది, 30 నుంచి 50 పిలకలు వస్తాయి. వచ్చిన పిలకలు ఒకే సారి పొట్టదశకు చేరి, పెద్ద, పెద్ద కంకులు వస్తాయి.

నూనెగింజల పథకం... రైతులకు లాభదాయకం

- **పథకం కింద వ్యవసాయ పరికరాలు, మందులు**
- **వాటిపై 50 శాతం సబ్సిడీ**

వనపర్తి వ్యవసాయం,జనవరి 2 : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న నూనెగింజల పథకం రైతులకు లాభదాయకంగా మారుతోంది. రైతులకు అందించే యాంత్రీకరణ పరికరాలతో పాటు ప్రత్యేకంగా ఈ పథకం అమలు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ పథకానికి 2017 -18 సంవత్సరానికి గాను 84 లక్షల రూపాయలు కేటాయించింది.

పథకం కింద అందించే పరికరాలు..

ఈ పథకం కింద ప్రభుత్వం వివిధ రకాల పరికరాలతో పాటు మందులు అందజేస్తోంది. రొటవేటర్లు(36, 42 బ్లేడ్లు), స్ప్రేయర్లు, నీటి సరఫరా పైపుల(తెల్లవి)తో పాటు జింక్, పురుగుల మందు, కలుపు మందులు అందించనున్నారు.

పరికరాలపై 50 శాతం సబ్సిడీ...

ఈ పథకం కింద అందించే పరికరాలు, మందులపై 50 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. సబ్సిడీ విలువ 50 వేలకు మించకుండా సరఫరా చేస్తారు. రొటవేటర్లలో 36 బ్లేడ్లు, 42 బ్లేడ్లు రెండు రకాలు వివిధ కంపెనీలకు చెందినవి అందిస్తారు. అలాగే స్ప్రేయర్లలో చేతి పంపులు, బ్యాటరీ పంపులు, తైవాన్ స్ప్రేయర్లు అందిస్తారు. ఈ ఏడాది జిల్లాకు 17 రొటవేటర్లు, 86 స్ప్రేయర్లు మంజూరయ్యాయి. పరికరాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్ , ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్ నఖల్లతో మండల వ్యవసాయాధికారికి అందజేయాలి.

మీకు తెలుసా



అధికారి పరిచయం



పేరు: తాడి సుజాత
హోదా: వనపర్తి జిల్లా వ్యవసాయాధికారి
విద్యార్హత: బీఎస్సీ అగ్రికల్చర్
భర్త పేరు: శ్యాం బెనర్జీ
హోదా: విజయ బ్యాంక్ మేనేజర్, హైదరాబాద్
సంతానం: సందీప్, సుమిత్
స్వస్థలం: కాకినాడ (తూర్పు గోదావరి జిల్లా)
నచ్చిన ప్రదేశం: అల్లిప్పి మున్నార్ (కేరళ)

- వనపర్తి వ్యవసాయం

ప్రాజెక్టుల భూ సేకరణ కోసం..

రూ.6 కోట్ల నిధులు కావాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కోరిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- మార్చి 31లోపు పూర్తి చేయాలి
- స్పెషల్ చీఫ్ సెక్రటరి ఎస్‌కే జోషి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 2: జిల్లాకు భూ సేకరణ నిమిత్తం కనీసం రూ.6 కోట్లు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ కోరారు. మంగళవారం స్పెషల్ చీఫ్ సెక్రటరి ఎస్‌కే జోషి ప్రిన్సిపాల్ కార్యదర్శి వికాస్‌రాజ్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ప్రాజెక్టుల నిర్మాణాలు, కావాల్సిన భూ సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. భూ సేకరణను మార్చి 31లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కావాల్సిన నిధులకు సంబం.దించిన నివేదికలు రాష్ట్రస్థాయి అధికారులకు పంపితే అనుకున్న సమయానికి నిధులు విడుదల చేయడానికి ఆస్కారం ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్‌ల కింద భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికే అవార్డులు పాస్ చేయడం జరిగిందన్నారు. నిధుల కొరత ఉన్నందున భూములు ఇచ్చిన రైతులతో ఏమీ మాట్లాడలేకపోతున్నామని అన్నారు. ప్రస్తుత అవసరాలకు కనీసం రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. నిధుల మంజూరు అయితే మార్చి 31లోప పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఈలు రంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీకృష్ణ, డీఈలు దేవన్న, రవీందర్‌కిషన్, విజయేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మధు, జేఈ బాలకృష్ణ, రాంప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

టీఎల్‌ఎం నిధులకు మోక్షం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: బోధన అభ్యాసన ప్రక్రియ విద్యార్థులకు ఆకట్టుకునేలా బోధించాలంటే ప్రయోగాత్మక పద్ధతి అవసరం. వివిధ రకాల నమూనాలు, చార్టులు, ఇతర ప్రదర్శన వస్తువుల సాయంతో బోధిస్తే విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం కావడమే కాకుండా, ఎక్కువ కాలం గుర్తుంచుకునే వీలుంటుంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ 2017-18 విద్యా ఏడాదికి సంబంధించి టీచింగ్, లర్నింగ్ మెటీరియల్ కొనుగోలు కోసం జిల్లాలోని 1,359 పాఠశాలలకు గాను రూ.23,22,500 మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

నాలుగేళ్లలో ఇదే మొదటి సారి

రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాలుగేళ్లుగా ఇప్పటి వరకు టీఎల్‌ఎం(టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) నిధులు విడుదల చేయడం ఇదే మొదటి సారి. ఈ బోధన అభ్యాసన సామాగ్రి కొనుగోలుకు సంబంధించి గత నాలుగేళ్లలో ఎలాంటి నిధులూ విడుదల చేయలేదు. కొందరు ఉపాధ్యాయులే సొంత నిధుల నుంచి ఎంతో కొంత ఖర్చు చేసి, పరికరాలు తేగా, మరికొందరు పరికరాలు కొనుగోలు చేయకుండానే బోధన చేశారు. పాఠశాలల్లో ఈ పరిస్థితిని గుర్తించిన విద్యాశాఖ ఈ ఏడాదికి సంబంధించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తూ, ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లాలో 1,359 పాఠశాలలకు సంబంధించిన అకౌంట్స్‌లో నేరుగా నిధులు జమచేశారు.

ప్రతి ఉపాధ్యాయుడికి రూ.500

టీఎల్‌ఎం పరికరాల కొనుగోలు కోసం ప్రతి ఉపాధ్యాయుడికి విద్యాశాఖ రూ.500 కేటాయించింది. ఈ నిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఖాతాల్లో ఇప్పటికే జమ అయ్యాయి. అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, గురుకుల, ఎయిడెడ్ మొదలైన పాఠశాలలకు ఈ నిధులు మంజూరు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు తనకు కేటాయించిన రూ.500లలో సగం తాత్కాలిక టీఎల్‌ఎం అవసరాలకు, మిగతా సగం టీఎల్‌ఎం తయారీకి అవసరం అయిన వస్తువుల కొనుగోలుకు ఖర్చు చేయాలి. హెడ్మాస్టర్ ఉపాధ్యాయులతో సమావేశం అయ్యి, టీఎల్‌ఎం జాబితా రూపొందించాలి.



బోధనోపకరణ

సంక్షిప్తం

కేజీబీవీ, మోడల్ స్కూల్
విద్యార్థులకు ఉచిత కిట్లు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూల్స్, గురుకుల హాస్టల్స్‌లో చదువుతున్న బాలికలకు సంబంధించి ప్రభుత్వం రూ.290 విలువ చేసే 15 వస్తువులను అందజేయనుంది. ఇందుకు సంబంధించిన కిట్లు మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయానికి చేరాయి. ప్రభుత్వం గతంలో విద్యార్థులకు కాస్మొటిక్ బిల్స్ ప్రతి నెల రూ.100 ఇచ్చే వారు. వాటిని విద్యార్థులు సరిగా వినియోగించుకోవడం లేదు. వార్డెన్స్, ప్రిన్సిపాల్స్ కూడా నెలనెలా అందించడం లేదన్న ఆరోపణలతో అన్ని హాస్టల్స్, కేజీబీవీలకు 'ఆరోగ్య పరిశుభ్రత కిట్'ను ఇచ్చేందుకు నిర్ణయించింది. ఇందులో 300 గ్రాముల బాడీ సోప్స్(స్నానం సబ్బు), 300 గ్రాముల డిటర్జెంట్ బార్స్, 100 గ్రాముల టూత్ పేస్ట్, టూత్ బ్రష్, టాల్కం పౌడర్, షాంపులు, తలకు నూనె, టంగ్ క్లీనర్, బొట్టు స్టికర్స్, దువ్వెన, హెయిర్ రబ్బర్ బ్యాండ్, సానిటరీ న్యాప్‌కిన్స్, మస్కిటో కాయిల్(ఆల్ అవుట్) ఉంటాయి. కేజీబీవీలకు సర్వశిక్షా అభియాన్ ద్వారా వీటిని అందించనున్నారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల పరికరాలను రెండు, మూడు రోజుల్లో అందజేయనున్నారు. వీటిని మూడు నెలలు వాడుకోవాల్సి ఉంటుంది. కిట్ సైజ్ పెంచాలనితే బాగుంటుందని ప్రిన్సిపాల్స్, వార్డెన్స్ అంటున్నారు.

జేసీ శివకుమార్‌నాయుడు బదిలీ

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి, జనవరి 2: జిల్లా జాయింట్ కలెక్టర్ కిల్లు శివకుమార్‌నాయుడు బదిలీ అయ్యారు. జిల్లాల విభజన తర్వాత అవశేష మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివకుమార్ నాయుడు 11 అక్టోబర్ 2016న బాధ్యతలు స్వీకరించారు. మహబూబ్‌నగర్ జేసీగా 14 నెలల 21 రోజులు పని చేశారు. ఈయన 2011 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. త్రిపుర-మణిపూర్ క్యాడర్‌లో, ఆ తర్వాత జీహెచ్ఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌గానూ పని చేశారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ క్యాడర్ ఎంచుకున్న శివకుమార్‌నాయుడిని అప్పట్లో మహబూబ్‌నగర్ జేసీగా నియమించారు. తాజాగా ప్లానింగ్ బోర్డు కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులిచ్చారు. ఈయన స్థానంలో వేరే అధికారిని నియమించకుండా కలెక్టర్‌నే అంతర్గతంగా ఏర్పాట్లు చూసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం.

నిర్దేశిత సమయంలోగా
భూ సేకరణ పూర్తి చేయాలి

- ప్రాజెక్టుల కింద భూ సేకరణలో వేగం పెంచండి
- కలెక్టర్ రొనాల్డ్ రోస్
- నేషనల్ హైవే, ఐటీ పార్కు స్థల సేకరణపై ఆరా

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 2: జిల్లాలో చేపట్టిన నూతన ప్రాజెక్టుల భూ సేకరణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ డి.రోనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేషనల్ హైవే 167, ఐటీ పార్కు, నూతన కలెక్టరేట్ భవనం కోసం స్థల సేకరణ సత్వరమే పూర్తి చేయాలన్నారు. మహబూబ్‌నగర్-నారాయణపేట రోడ్డు విస్తరణ కోసం 93 ఎకరాలకు సంబంధించిన ఫాం సీ పబ్లికేషన్ ఎంత వరకు అయ్యిందని అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డుకు భూ సేకరణ, ఇండ్లు, గోదాములు పెండింగ్‌లో ఉన్నందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నూతన కలెక్టరేట్‌కు సంబంధించి భూ యాజమానులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు చెల్లింపులు కొంత ఆలస్యం జరిగినా.. త్వరలోనే చెల్లిస్తామన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధికారులుకు నివేదించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట్ సబ్ కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఆర్డీఓ లక్ష్మినారాయణ సర్వే ల్యాండ్ ఏడీ శ్యాంసుందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రతి శనివారం
సమావేశం ఏర్పాటు చేసుకోవాలి

- కలెక్టర్ రొనాల్డ్‌రోస్
- యునిసెఫ్ ఫోన్ లు యువశక్తి ప్రాజెక్టు లీడర్స్‌కు అందజేత

మహబూబ్‌నగర్ కలెక్టరేట్. జనవరి 2: గ్రామ పంచాయతీ భవనాల్లో ప్రతి శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణాలు, ఆరోగ్య పరమైన అంశాలపై చర్చించుకోవాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ సూచించారు. జిల్లాలో యనిసెఫ్ ఆధ్వర్యంలో పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, యువశక్తి ప్రాజెక్టు లీడర్స్ మంగళవారం కలెక్టర్‌ను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యునిసెఫ్ వారు అందించిన మొబైల్ ఫోన్‌లను కలెక్టర్ యువశక్తి ప్రాజెక్టు లీడర్స్‌కు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 10 నుంచి 19 సంవత్సరాలు బాల బాలికలు గ్రామ స్థాయిలో గ్రూప్ కావడం సంతోషమన్నారు. భావ ప్రకటనలు చేసేందుకు ఈ మొబైల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆరోగ్యం, విద్యా పరమైన అవసరాలను యూ రిపోర్టు ఇండియా అనే దానిలో పోస్టు చేయొచ్చ తెలిపారు. ఇది వాట్సాప్‌లా దేశ వ్యాప్తంగా చూసుకోవచ్చన్నారు. అందుకు సంబంధిత అధికారులు లేదా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యక్తులు స్పందించి, సమస్యలను పరిష్కరిస్తారన్నారు. వీటితో పాటు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సమావేశంలో 26 మండలాల నుంచి వచ్చిన కౌమార బాల బాలికలు, యునిసెఫ్ కో ఆర్డినేటర్ బాలచందర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎకో-క్లబ్ చంద్రశేఖర్, ఐపీడబ్ల్యూడబ్ల్యూ ఏ గోవర్ధిని, టచ్ వినయ్‌కుమార్, బర్డ్స్ లక్ష్మణ్, హెల్ప్ అశోక్‌కుమార్, డీపీఓ వెంకటేశ్వర్లు, డీఈఓ సోమిరెడ్డి, డీఎస్‌డీఓ సత్యవాణి, ఐసీడీఎస్ పీడీ శంచరాచారి, డీసీఎల్ డీడబ్ల్యూఓ ఎన్ సీఎల్‌పీ అధికారులు పాల్గొన్నారు.

OFFICE OF THE GADWAL MUNICIPALITY JOGULAMBA GADWAL Dist.

No.E2/14thFC/SFC/2017 Date: 02 -01-2018

'e'procurement Tender Notice

S.No.	Name of Work	Grants	No.of Works	Estimated Amount (Rs.In Lakhs
1	Developmental works in Gadwal Municipality such as laying of cc road, cc drains, cover slabs, shed construction, laying Pipelines.	14th F.C	15	112.00
2	Developmental work in Gadwal Muncipality such as laying of cc road, cc drains, cover slabs	SFC	01	5.50
3	Providing of DI Pipe line to be effected under Construction of ROB from Railway K.m 187/4-5 of Secunderabad to Kurnool section Road K.m 0/2-4 of Gadwal to Rangapur Road in Gadwal Municipality	M.G.F	01	49.00
4	Providing 125w led lamps from pjp right canal to Krishna Pushkara ghat at nadi agraharam in Gadwal municipality	M.G.F	01	25.00

Bid Document Download Start Date	: 03-01-2018 at 10:30AM
Bid Document Download end date	: 10-01-2018 at 3:00PM
Last Date & Time for receipt of bids	: 10-01-2018 at 4:00PM
Price Bid Opening Date	: 10-01-2018 at 5:00PM

Further details can be seen @ e-procurment market place https://tender.telangana.gov.in/ and contact for further details if any on phone : 9849907791

Sd/- COMMISSIONER
GADWAL MUNICIPALITY

మహబూబ్‌నగర్ సిటీ

'స్త్రీలపై అఘాయిత్యాలు సమాజ మనుగడకు గొడ్డలిపెట్టు'

పాలమూరు, జనవరి 2 : స్త్రీలపై జరిగే అఘాయిత్యాలు సమాజ మనుగడకు గొడ్డలిపెట్టులాంటివని డాక్టర్ ప్రతిభ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సుశృత ప్రజావైద్యశాలలో ఏఐవైఎఫ్ యువ మహిళా విభాగం రూపొందించిన పాకెట్‌క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఆచార, సాంప్రదాయ, సాంస్కృతిక అలవాట్లపై పాశ్చాత విషసంస్కృతి విజృంభిస్తోందన్నారు. మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ యువ మహిళా రాష్ట్ర కన్వీనర్ కె.శ్యామల, కృష్ణవేణి, పద్మావతి, శారద, రజిత, పి.సురేష్, స్వప్న, లావణ్య పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	10
వెంకటాద్రి	ఆక్సిజన్X
వెంకటేశ్వర గోల్డ్	హలో
శ్రీనివాస	అదిరింది
మహేశ్వరి	ఇఈ
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై

కూరగాయల ధరలు



టమాట	10	క్యాప్సికమ్	50
వంకాయ	20	దొండకాయ	34
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బీర్నీస్	50
బెండ	40	బీట్‌రూట్	40
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	16
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	50	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
వన్X టౌన్X సీఐ	9440795706
టూటౌన్X సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
వన్X టౌన్X ఎస్సై	9440795704
టూటౌన్X ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522

హలో.. Hello Andhrajyothy ఆంధ్రజ్యోతి

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ	99859 21377
విద్యావిభాగం, క్రీడలు	94411 41359
విద్యుత్, వ్యవసాయం	94407 19916
వైద్యవిభాగం	98858 87348
కలెక్టరేట్	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ	94417 40122
భగీరథకాలనీ	94942 70180
పాలమూరు యూనివర్సిటీ	81067 53804

అందని ద్రాక్షగా కంప్యూటర్ విద్య

- సాంకేతిక విద్యకు దూరమవుతున్న విద్యార్థులు
- బోధకుల నియామకంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి2: మహబూబ్‌నగర్ అర్బన్X మండల పరిధిలో గల పలు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో లక్ష రూపాయలు వెచ్చించి విద్యార్థులకు సాంకేతిక విద్యాను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు బోధకులు లేక నిరుపయోగంగా మారాయి. బోధకులను నియమించి కంప్యూటర్లను వినియోగంలోకి తేవాలని, నాలుగు ఏళ్లుగా విద్యార్థులు కోరుతున్న అధికారులు స్పందించడం లేదని వాపోతున్నారు. మహబూబ్‌నగర్ అర్బన్X మండల పరిధిలో మొత్తం 88ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అందులో 22ఉన్నత, 8 ప్రాథమికోన్నత, 58 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కంప్యూటర్లు ఏర్పాటు చేసింది. కానీ కంప్యూటర్ విద్యను బోధించేందుకు బోధకుల ను మాత్రం ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులకు బోధన అందడం లేదు. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో కంప్యూటర్లు ఉన్నా దిష్టిబొమ్మల్లా మారాయి. ప్రభుత్వం మాత్రం అన్ని పాఠశాలల్లో గణితం, భౌతికశాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు గతంలో శిక్షణ ఇచ్చింది. విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించాలని సూచించింది. కానీ వారు మాత్రం తమకు ఎందుకులే అన్న విధంగా వ్యవహ రిస్తున్నారు. పాఠశాలకు సంబంధించిన పనులు చేసుకుంటున్నారే తప్పా విద్యార్థుల కు మాత్రం బోధన చేయడం లేదన్న ఆరో పణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలలో మాత్రం కంప్యూటర్లు ఉన్నా వాటిని పట్టించుకున్న పాపాన పోలేదన ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు దృష్టిసారించి కంప్యూటర్ విద్యను బలోపేతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


పట్టణంలో ఓ పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు (ఫైల్)

● బోధకులను నియమించాలి

పాఠశాలల్లో కంప్యూటర్ బోధకాలను నియమించాలి. విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలి. దీనిపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ఉపాధ్యాయులకు బాధ్యతలు ఇవ్వడంతో వారు విద్యార్థులకు సరియైన న్యాయం చేయడం లేదు. ప్రతి పాఠశాలలో కంప్యూటర్ బోధన కోసం గతంలో మాదిరిగా బోధకులను నియమించాలి.

- దండు చెన్నప్ప, ఉపాధ్యాయుడు



● కంప్యూటర్ ఉన్నాయి... బోధకులు లేరు

మండల పరిధిలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్లు ఉన్నాయి. కానీ బోధకులు లేక పోవడం వల్ల విద్యార్థులకు బోధన సాగడం లేదు. గణితం, భౌతిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. వారు బోధన చేయాల్సి ఉంది. కానీ పనిభారం వల్ల బోధన చేయలేక పోతున్నారు.

- కృష్ణగోపాల్, యంఈఓ అర్బన్ మహబూబ్‌నగర్



లౌకికశక్తుల ఐక్యతే ప్రత్యామ్నాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ
- ఏబీ బర్ధన్X కు నివాళి అర్పించిన పార్టీ శ్రేణులు

పాలమూరు, జనవరి 2 : వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికశక్తుల ఐక్యతే అవకాశ, మతోన్మాద రాజకీయాలకు ప్రత్యామ్నాయమని సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ అగ్రనాయకుడు, దివంగ ఏబీ బర్ధన్X 2వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిజం సిద్ధాంతాన్ని పోరాటంగా మలిచి, సమరశీల పోరాటాలను ఏబీ బర్ధన్X నడిపారన్నారు. మతోన్మాదుల పుట్టినిల్లు నాగ్‌పూర్‌లో జన్మించి చిన్నతనంలోనే అభ్యుదయ భావాలతో పేదల కడగండ్లు, కార్మికుల కష్టాలను చూసి కమ్యూనిస్టుగా మారాడన్నారు. బొంబాయిలో కార్మికలోకాన్ని కదంతొక్కించిన ధీశాలన్నారు. బర్ధన్X స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి. సురేష్, యం.బి కృష్ణయ్య, యం. రాంమ్మోహన్X , యంఆర్‌యూఎఫ్ కన్వీనర్ హనీఫ్‌అహ్మద్, జబ్బార్, చాంద్‌పాష, ఖాజామైనద్దీన్X , ఎ.మధుగౌడ్, వెంకటేష్, ప్రవీణ్, వెంకట్రాములు, మొగులయ్య, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఉపాధ్యాయుల తీరుపై డీఈఓ ఆగ్రహం

- అప్పన్నపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ సోమిరెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: అప్పన్నపల్లి ఉన్నత పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు పెట్టడంపై డీఈఓ సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన అప్పనపల్లిలోని జిల్లా పరిషత్X ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు చదవడం, రాయడం సరిగ్గా రావడం లేదని ఉపాధ్యాయుల తీరుపై ఒక్కింత ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని హెడ్మాస్టర్‌ను ఆయన ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల తీరుపై సంతోషం వ్యక్తం చేశారు.

నేడు వాసవీ డిగ్రీ కళాశాలలో సాహితీ సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: జిల్లా కేంద్రంలోని వాసవీ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 11గంటలకు ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకుని ప్రత్యేక తెలుగుసాహిత్య సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ రజినికాంత్X ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు యుఎస్‌ఏలోని సృజనరంజని పత్రిక సంపాదకులు తాటిపాముల మృత్యుంజయుడు, డీఆర్‌ఓ కోట్ల వెంకటేశ్వర్లు, జాతీయ సాహిత్య పరిషత్X అధ్యక్షుడు పొద్దుటూరి ఎల్లా రెడ్డి, గౌరవాధ్యక్షుడు వల్లపురెడ్డి, మనోహర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కవులు, పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేడు ఎంవీఎస్‌లో జాతీయ వర్క్‌షాప్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ,పీజీ కళాశాలలో బుధవారం రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఓటర్ల ప్రవర్తన, వ్యూహాలు, సమస్యలు, సవాళ్లు అనే అంశంపై జాతీయస్థాయి వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.జి.యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతన వత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను మంగళవారం డీఈఓ సోమిరెడ్డి తన చాంబర్స్‌లో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు దుంకుడు శ్రీనివాస్, కార్యదర్శి మరికంటి బాల్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

టీటీయూ ఆధ్వర్యంలో..

తెలంగాణ టీచర్స్ యూనియన్X ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను డీఈఓ సోమిరెడ్డి మంగళవారం ఆయన చాంబర్స్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షుడు పవన్X కుమార్, ప్రధానకార్యదర్శి నాగేంద్రశర్మ, నాయకులు మహేశ్వర్, మోనయ్య, విజయ్‌ప్రతాప్‌రెడ్డి, ప్రభావతి, జగదీశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లిటిల్‌రోజ్ పాఠశాలలో...

పట్టణంలోని ప్రేమ్‌నగర్‌లో గల లిటిల్‌రోజ్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను మంగళవారం ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ హెచ్X . రాచందర్‌జీ, అధ్యక్షుడు ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హెచ్X .వినయ్‌కుమార్, ట్రస్మా జిల్లా నాయకులు అన్సర్‌హుస్సేన్X , ప్రిన్సిపాల్ విజయమ్మ, ఉపాధ్యాయులు రవీందర్ జీ, నవనీత, జయ, సుజిత,రియాజ్, మహేశ్వరి, విద్యశ్రీ, ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆవిష్కరించారు.ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాము, నాయకులు రాజుకుమార్, నరెందర్, గణేష్, శ్రీశైలం,రాజ్యలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేసిన విద్యుత్ కార్మికులు

పాలమూరు, జనవరి 2 : వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్ ను అందజేయటంతో సఫలీకృతులైన సిబ్బందికి సీఎం కేసీఆర్ ఇంక్రిమెంట్ ప్రకటించడంపై మంగళవారం 327 యూనియన్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్.ఈ కె.రాముడు, డీఈ బి.నవీన్ కుమార్‌లను కలిసి కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు షాహెద్‌అలీ, బాబ్యానాయక్, బాల్‌రాం, సారంగం పాల్గొన్నారు.



ఎస్‌ఈకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

ఏ పాత్రైనా అదుర్స్

- నృత్యంలో రాణిస్తున్న చిన్నారి హర్షశ్రీ
- పలు ప్రదర్శనల్లో బహుమతి సొంతం
- తల్లిదండ్రులు, మాస్టర్ ప్రోత్సాహంతో ముందుకు..

భగీరథకాలనీ,జవనరి 2 : బుడిబుడి నడకల చిన్నారి. చిట్టిపొట్టి అడుగులతో చిందులేస్తూ ప్రశంసలు అందుకోవడం చిన్నారి హర్షశ్రీ సొంతం. పాలమూరు పట్టణంలోని భగీరథకాలనీకి చెందిన సుమలత, నాగరాజురెడ్డి దంపతుల గారాలపట్టి హర్షశ్రీ. మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతోంది. ఆ చిన్నారి చిలిపి చేష్టలను గమనించి తల్లిదండ్రులు పాఠశాలలో డ్యాన్స్ మాస్టరుగా పని చేస్తున్న విజయలక్ష్మి వద్ద డ్యాన్స్ నేర్చుకొనేందుకు పంపుతున్నారు. పాఠశాలలో నిర్వహించే ప్రతి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పాత్ర ఏదిచ్చినా వదిగిపోతూ చక్కటి ప్రదర్శన ఇస్తూ పలువురి మన్ననలను అందుకుంటోంది. ఇటీవల పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో చిన్నారి తన ప్రదర్శన ఇచ్చింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున కళాభారతిలో నిర్వహించిన త్యాగరాయ నృత్య కళ ప్రదర్శన కార్యక్రమంలో పాఠశాల తరపున పాల్గొని మంచి ప్రదర్శన ఇచ్చి బహుమతి గెలుపొందింది. ప్రతి కార్యక్రమానికి పాత్రకు సంబంధించిన డ్రెస్, నగల అలంకరణలకు అయ్యే ఖర్చు అధికమైనా చిన్నారిలోని ట్యాలెంట్, ఆ పాత్రలోని మదురానుభూతులు తలుచుకుంటే అన్ని మరిచిపోతామంటున్నారు చిన్నారి తల్లిదండ్రులు. ఈ సందర్భంగా చిన్నారి మాట్లాడుతూ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోని తన ప్రతిభను మెరుగు పర్చుకుంటానని అన్నారు. డాన్స్ మాస్టర్ కూడా చక్కగా ప్రోత్సహిస్తున్నారన్నారు.



కళాభారతిలో త్యాగరాయ నృత్యంలో పాల్గొన్న చిన్నారి



నృత్యం చేస్తున్న చిన్నారి హర్షశ్రీ

సంక్షిప్త వార్తలు

7న అమ్మ కళాక్షేత్రం ఆధ్వర్యంలో పాటల పోటీలు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 2 : ఈ నెల 7న అమ్మ కళాక్షేత్రం ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్‌లో రాష్ట్రస్థాయి భక్తి, దేశభక్తి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు కళాక్షేత్రం జిల్లా అధ్యక్షుడు వేముల బాలచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సి. లక్ష్మా రెడ్డి, ఎంపీ. జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'డీఈఓపై చర్యలు తీసుకోవాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 2: జిల్లా విద్యాశాఖలో మాదిగ ఉద్యోగస్థులను వేధిస్తున్న డీఈఓ సోమిరెడ్డిపై చర్యలు తీసుకోవాలని మాదిగ విద్యార్థి సమాఖ్య నాయకులు మంగళవారం కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. నవాబ్‌పేట మండలం ఎంఈఓ అనంతప్పపై ఎలాంటి విచారణ చేయకుండానే సస్పెన్షన్ కు సిఫారసు చేసి సస్పెండ్ చేయించారని ఆరోపించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర ఇన్ చార్జి పి. బాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మస్తాన్ మాదిగ, బొక్క రాములు మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

నేడు టీ-మాస్ కవి సమ్మేళనం

పాలమూరు, జనవరి 2: టీ- మాస్ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం ఎన్ టీఆర్ డిగ్రీ కళాశాలలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సాహిత్యవేదిక చైర్మన్ చరణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం ఐదుగంటల నుంచి నిర్వహించే కవి సమ్మేళనంలో కవులు అందరు పాల్గొనాలన్నారు.

నేడు సావిత్రిబాయిపూలే జయంతి

పాలమూరు, జనవరి 2: సామాజిక నాయకురాలు సావిత్రిబాయిపూలే జయంతిని టీ-మాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ బి. చంద్రకాంత్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సావిత్రిబాయిపూలె జయంతిని మహిళా ఉపాధ్యాయదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఎన్ టీఆర్ జూనియర్ కళాశాలలో..

సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం ఎన్ టీఆర్ జూనియర్ కళాశాలలో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అంధుల పాఠశాల సందర్శన

పాలమూరు యూనివర్సిటీ,జనవరి 2: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పీయూఎం ఎస్‌డబ్ల్యూ విద్యార్థులు పట్టణంలోని మెట్టుగడ్డలోని అంధుల పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేక్, చాక్లెట్స్, బిస్కెట్‌లను అందజే శారు. కార్యక్రమంలో పీయూ విద్యార్థులు పాల్గొన్నారు.

7 నుంచి యోగా శిబిరం

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 2: ఈ నెల 7 నుంచి 11 వరకు హైదరాబాద్‌లో దిండిగల్ ఎయిర్‌పోర్టు అకాడమి ఎదురుగా గల విశాల్ ప్రకృతినివాస్‌లో యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పతాంజలి యోగా సమితి, భారత స్వాబమాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు పస్పరి శివుడు పేర్కొన్నారు. యోగా సర్టిఫికెట్ వల్ల ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.

అయ్యప్ప దీక్షతో ఆరోగ్యవంతమైన జీవితం

భగీరథకాలనీ, జనవరి 2: అయ్యప్ప దీక్షతో ఆరోగ్యవంతమైన జీవితం పొందవచ్చునని సీఐ సీతయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని న్యూటౌన్ కు చెందిన హనుమాన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు నారికేళ గురుస్వామి పుట్టి సురేష్‌చందర్ గురుస్వామి ఆధ్వర్యంలో 75 వయస్సులో 40వ సారి శబరిమల యాత్ర చేస్తున్న సాంబశివుడు గురుస్వామిని సన్మానించారు. ముఖ్య అతిథులుగా సీఐ సీతయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, కౌన్సిలర్ కృష్ణమోహన్ , ముత్యం గురుస్వామి, జగదీష్‌చందర్, తోటరాజు గురుస్వామి, రమేష్‌చందర్, బాలస్వామి, బాలుచందర్ పాల్గొన్నారు.

ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన విశ్రాంత ఉద్యోగులు

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 2: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పోలీసు విశ్రాంత ఉద్యోగులు ఎస్పీ డా.బి.అనురాధను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ భాస్కర్, విశ్రాంత ఉద్యోగులు రాజయ్య, సాయిరెడ్డి, కృష్ణుడు, రాఘవరెడ్డి, పటేల్‌సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

● పదవీ విరమణ ఉద్యోగులకు సత్కారం

పోలీసుశాఖలో సుదీర్ఘ కాలం పనిచేసి డిసెంబర్ మాసంలో పదవీ విరమణ పొందిన పోలీసులను ఎస్పీ అనురాధ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్‌బీ ఇన్ స్పెక్టర్ గిరిబాబు, పీఆర్‌ఓ మన్మోహన్ పాల్గొనగా ఏఎస్సై దేశ్యానాయక్, హెడ్‌కానిస్టేబుల్ సిరాజుద్దీన్ లు సత్కారం అందుకున్నారు.

మున్సిపాలిటీలో నూతన సంవత్సర వేడుకలు

రాజేంద్రనగర్, జనవరి 2: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా పాలమూరు మున్సిపాలిటీలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ రాధ మున్సిపల్ అధికారుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ఈ ఏడాది మున్సిపాలిటీ అభివృద్ధికి పునరంకితం కావాలని, అందరు కలిసి సమిష్టిగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు యం.ఏ.హాది, కృష్ణమోహన్ , రషీద్, యంఈ, సత్యనారాయణ, డీఈ బెంజిమన్ , ఏఈ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

వెల్లువిరిసిన మత సామరస్యం

- అయ్యప్పస్వాములకు ముస్లిం సోదరుల అల్పాహారవిందు
- హాజరైన ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్‌పర్సన్

రాజేంద్రనగర్, జనవరి 2: పాలమూరులో మతసామరస్యం వెల్లువిరిసింది.. ముస్లిం సోదరులు అయ్యప్పస్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. మనుషులంతా ఒక్కటేనని, మతాలు మనుషలను వేరుచేయలేవని చాటిచెప్పారు. ఇటీవల పాలమూరులో ఒకట్రెండు ఘటనలు జరిగిన నేపథ్యంలో మైనార్టీ సోదరులు అయ్యప్పలకు ఆతిథ్యం ఇవ్వడం ప్రాధాన్యతను సంతరించుకుంది. హిందూ, ముస్లిం బాయ్‌బాయ్ అన్న విధంగా మహబూబ్‌నగర్ మైనార్టీ సోదరుల తరపున పట్టణంలోని స్టేషన్ రోడ్‌లో ఉన్న హనుమాన్ దేవాలయం, అయ్యప్పదేవాలయంలో మంగళవారం రాత్రి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు అయ్యప్పస్వామి నైవేద్యం పూజ నిర్వహించారు. మైనార్టీ సోదరులే అయ్యప్పస్వాములకు అల్పాహారం వడ్డించారు. ఎమ్మెల్యే వి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పాలమూరులో ఒకరి పండగలు, సంస్కృతులను మరొకరు గౌరవించుకునే సాంప్రదాయం ఉన్నదన్నారు. దసరా ర్యాలీకి ముస్లిం సోదరులు స్వాగతం పలుకుతారని, రంజాన్ సందర్భంగా ముస్లింసోదరులకు హిందువులు ఇఫ్తార్ విందు లు ఇస్తుంటారని గుర్తుచేశారు. టీఆర్‌ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల మైనార్టీ సోదరులు పాల్గొన్నారు. నాయకులు మక్సూద్, జావెద్‌బేగ్, మాజ్‌అన్వర్, మేరా జ్ హుస్సేన్ , అజర్,. నూర్ అబ్దుల్‌హక్, ఎంఐఎం షోయబ్‌హుస్సేన్ , సుజాద్, కాంగ్రెస్ నేత ఉమర్, చింటుగురుస్వామి, సురేష్, భూషణ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే,చైర్‌పర్సన్



స్వాములకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న ముస్లిం మత పెద్దలు

What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
   1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
   2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది
2. శీర్షికా పద్ధతిలో లోపం
   1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
   2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
   3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
   4) పైవన్నీ
3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
   1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
   2) విద్యార్థికి విసుగు రావచ్చు
   3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
   4) మనో వైజ్ఞానికంగా తగినది
4. శీర్షికా పద్ధతిలో లాభం?
   1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
   2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు
5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
   1) మనో వైజ్ఞానిక ఆధారాలు
   2) అభ్యసన అనుభవాలు
   3) భాషా శైలి 4) విజయ జ్ఞానం
6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
   1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
   2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
   3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
   4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి
7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
8. కిందివాటిలో రచయిత లక్షణం?
   1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
   2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
   3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
   4) పైవన్నీ
9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
   1) ఉపయోగితా సూత్రం
   2) సమైక్యతా సూత్రం
   3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
   4) విరామ సమయ సద్వినియోగ సూత్రం
10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
    1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
    3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి
11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
    1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
    3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3
12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 140 మార్కులు
    3) 110 మార్కులు 4) 120 మార్కులు
13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 1200 మార్కులు 2) 300 మార్కులు
    3) 250 మార్కులు 4) 350 మార్కులు
14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 150 మార్కులు
    3) 200 మార్కులు 4) 50 మార్కులు
15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 40 మార్కులు 2) 100 మార్కులు
    3) 150 మార్కులు 4) 50 మార్కులు
16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
    1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి
17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
    1) చారిత్రక 2) శీర్షిక
    3) ఏక కేంద్ర 4) శాఖాంతర
18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
    1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
    2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
    3) గెస్టాల్ట్ వాదం
    4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏకకేంద్ర
    3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి
20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్ర
    3) రుతు క్రమ 4) సమైక్య
21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్రక
    3) రుతు క్రమ 4) సమైక్య
22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
25. COPES ముఖ్య ఉద్దేశం?
    1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
    2) మౌళిక భావనలను పెంపొందించడం
    3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం
26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
    1) లాటిన్ 2) గ్రీక్
    3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం
28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
    1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
    2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
    1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
    2) వెన్నింగ్ హామ్
    3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్
30. 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్
31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
    1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
    2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
    1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
    3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్
33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
    1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977
34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
    1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
    3) సామాజిక వనరుల సద్వినియోగం
    4) చిన్న కుటుంబ భావన
35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
    1) 80, 20 2) 20, 80
    3) 70, 30 4) 50, 50
36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
    1) 3 2) 5 3) 7 4) 10
37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
    1) కొఠారి కమిషన్
    2) మాధ్యమిక విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ
38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
    1) కృత్య కేంద్రీకృత సూత్రం
    2) సమైక్యతా సూత్రం
    3) అనుభవ సామర్థ్యం సూత్రం
    4) వ్యవస్థీకరణ సూత్రం
39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
    1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం
40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
    1) అనుభవ సామర్థ్య సూత్రం
    2) వ్యవస్థీకరణ సూత్రం
    3) దూరదృష్టి సూత్రం
    4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
    1) వ్యవస్థీకరణ సూత్రం
    2) అనుభవ సామర్థ్య సూత్రం
    3) మార్పునకు అనువుగా ఉండటం
    4) ఏదీ కాదు
42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
    1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి
43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
    1) ఏక కేంద్ర 2) చారిత్రక
    3) ప్రక్రియ 4) శీర్షిక
44. అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి
45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి
46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
    1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
    1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
    3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి
48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
    1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి
49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
    1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
    3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి
50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

[redacted] క్రైమ్ వార్తలు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మిడ్జిల్, జనవరి 2: మండలంలోని చిల్వేరు గ్రామ శివారులోని దుందుబీవాగు నుంచి మంగళవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల సైదులు తెలిపారు. ఈ ప్రాంత రైతులు ఇచ్చిన సమాచారం మేరకు వాగును సందర్శించామన్నారు. మూడు ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

హత్య కేసులో ముగ్గురికి రిమాండ్

గోపాల్‌పేట, జనవరి2: బిజినపల్లి మండలం మంగనూర్ వంగ నర్సమ్మ(70) హత్య కేసులోని ముగ్గురి నిందితులను మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు వనపర్తి జిల్లా సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రేవల్లి మండల పరిధిలోని గొల్లపల్లి సమీపంలో ఈ నెల 28న వృద్ధురాలు హత్యగావింప బడిన విషయం తెలిసిందే. గోపాల్‌పేటకు చెందిన చెన్నమ్మ, పద్మలను మహబూబ్ నగర్ జిల్లా జైలుకు.. ఎర్రన్నను నాగర్‌కర్నూల్ జిల్లా జైలుకు తరలించామన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ధరూరు, జనవరి 2: అల్వాల్ పాడు సమీపంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ మురళీగౌడు తెలిపారు. ఇతని వయసు 40 సంవత్సరాలుఉండొచ్చన్నారు. గ్రామస్థులు తెలిపిన సమాచారం మేరకు ఈయన కన్నడ మాట్లాడుతూ ఇక్కడ తిరిగేవాడని చెప్పారు. చలి తీవ్రత, అనారోగ్యాల కారణాలతో మృతి చెంద ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

కల్లు దుకాణంపై ఎక్సైజ్ అధికారుల దాడులు

అమరచింత, జనవరి 2: మండలంలోని క్రిష్ణంపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణంపై సోమవారం అర్ధరాత్రి ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 78 లీటర్ల కల్తీకల్లును ధ్వంసం చేసి నిర్వాహకులు మహేందర్‌గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు శా ఎక్సైజ్ ఎస్ఐ ఖాజామైనోద్దీన్ తెలిపారు. మంగళవారం ఉదయం వీరిని తహసీల్దార్ పాండునాయక్ ముందు బైండోవర్ చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

పెబ్బేరు, జనవరి 2: మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పూటన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గాయపడ్డాడు. కొత్తకోట వైపు బైక్‌పై వెళ్తుండగా రాంపురం నుంచి పెబ్బేరుకు వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతని కాలు, చేయి విరిగాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కొత్తకోటలో దొంగల వీరంగం



బాధితులతో మాట్లాడుతున్న ఎస్ఐ రవికాంత్‌రావు

- ఏడు ఇళ్లలో చోరీ
- 4 తులాల బంగారు, రూ.25 వేల నగదు అపహరణ

కొత్తకోట, జనవరి 2: మండల కేంద్రంలో మంగళవారం దొంగలు వీరంగం సృష్టించారు. ఏడు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రామవేంద్ర కాలనీలోని రాములు, నాగరాజు, సునీల్ కుమార్, అమరేందర్ రెడ్డి, గొల్ల వెంకటేష్, మన్నెంకొండ సాగర్, పాష, రామచంద్రయ్య ఇళ్లకు తాళాలు వేసి వారు పనులకు వెళ్లారు. ఈ ఇళ్లలో ఎవరూ లేరని వారు గుర్తించారు. తాళాలు విరగొట్టి బీరువాలు, పెట్టెలను సోదించారు. ఈ ఏడు ఇళ్లలో రూ.25 వేల నగదు, నాలుగు తులాల బంగారంను తీసుకెళ్లారు. తాళాలు వేసిన ఇళ్ల తలుపులు తెరుచుకుని ఉండటాన్ని పక్కింటి వారు గమనించారు. దగ్గరికి వెళ్లి చూస్తే విరిగి పడి ఉన్న తాళాలు కన్పించాయి. దొంగలు పడ్డారని గుర్తించి ఇంటి యజమానులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ రవికాంత్ రావు తన సిబ్బందితో వచ్చి దొంగతనాలకు గురైన ఇళ్లను పరిశీలించారు. దొంగల ముఠా పనే ఉంటుందని గ్రహించి జిల్లా ఉన్నతాధికారులకు తెలిపి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులు అప్రమత్తంగా లేకపోవడంతోనే ఈ చోరీలు జరుగుతున్నాయని పట్టణవాసులు మండిపడుతున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



లింగాల: జనవరి 2: మండలం లోని అవుసలికుంట గ్రామానికి చెందిన మద్దెల అంజలి (30) అనే వివాహిత హైదరాబాద్ ఆస్పత్రి లో చికిత్స పొందు తూ కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ విష్ణు తెలిపారు. సోమవారం రాత్రి సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఆల్ఫాజోలం పదార్థం స్వాధీనం

జడ్చర్ల, జనవరి 2 : కల్లులో వినియోగించే మత్తు పదార్థాన్ని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ గణపతి రెడ్డి మంగళవారం తన బృందంతో రాజాపూర్ మండల కేంద్రంలో పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.10వేలు ఉంటుందన్నారు. అనంతరం ఆయన జడ్చర్ల ఎక్సైజ్ సీఐ ఎండీ ఖాలీద్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాజాపూర్ మండల కేంద్రంలో రూట్‌వాచ్ చేస్తుండగా కుచ్చర్‌కల్‌కు చెందిన రాజేశ్‌గౌడ్ ద్విచక్రవాహనంపై తెల్లపౌడర్‌లో ఆల్ఫాజోలం కలిపిన రెండు ప్యాకెట్లను తీసుకు వస్తుండగా గుర్తించామన్నారు. మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని, ఎక్కడి నుంచి తీసుకువస్తున్నావని ప్రశ్నించగా జడ్చర్లలోని వెంకటేశ్‌గౌడ్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు రాజేశ్‌గౌడ్ తెలిపాడని వివరించారు. ఈ పదార్థాన్ని కల్తీకల్లులో వినియోగిస్తారని చెప్పారు. స్వాధీనం చేసుకున్న పదార్థంను జడ్చర్ల ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించి, కేసు నమోదు చేశామని వివరించారు.



మత్తుపదార్థంను చూపిస్తూ వివరాలు వెల్లడిస్తున్న సీఐ గణపతిరెడ్డి

కాంగ్రెస్‌లోకి సురేందర్ రెడ్డి వర్గం

- ఉత్తమ్, కుంతియా సమక్షంలో చేరిక



పార్టీలో చేరుతున్న నాయకులు

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి జనవరి 2: హన్వాడ జడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, ఆమె తనయుడు సురేందర్‌రెడ్డి వారి అనుచరులు, అభిమానులతో కలిసి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. హైద్రాబాద్‌లోని గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కుంతియా, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీరికి స్వయంగా కండువాలు కప్పి ఆహ్వానించారు. కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి, మాజీ మంత్రి వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి, ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎంపీ మల్లు రవి, పీసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎన్ .శారద, డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

పురపాలిక కమిషనర్‌గా రామ్ చందర్‌నాయక్

- నేడు బాధ్యతల స్వీకరణ ● ఆర్డీఓ విముఖత
- తర్జనభర్జన అనంతరం ఎఫ్ఎస్ఓ నియామకం
- బాధ్యతలు తీసుకున్నాక రిలీవ్ కానున్న దేవ్‌సింగ్

మహబూబ్‌నగర్ జనవరి 2: ఆంధ్రజ్యోతి చెప్పిన మాట నిజమైంది..పాలమూరు మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమిషనర్ ఆర్డర్ మారింది.కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్‌ను డీఎంఏ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన కలెక్టర్ ఆ స్థానంలో ఆర్డీఓ లక్ష్మీనారాయణకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రెండ్రోజుల క్రితం ఉత్తర్వులు జారీచేశారు. బాధ్యతలు స్వీకరించడానికి ఆర్డీఓ నిరాసక్తత చూపించారు. మంగళవారం బాధ్యతలు తీసుకోవాల్సి ఉండగా ఆయన తన నిర్ణయాన్ని కలెక్టర్‌కు విన్నవించారు. దీంతో మరో అధికారి పేరుకోసం పలువురు అధికారుల పేర్లను పరిశీలించారు. మధ్యాహ్నం 3 గంటలకే అధికారి బాధ్యతలు తీసుకోవాల్సి ఉండగా పేరు ఖరారు కాలేదు.

చాలాసేపు తర్జనభర్జన అనంతరం చివరకు ఆర్డీఓ క్యేడర్ ఉన్న ఫారెస్ట్ సెటిల్‌మెంట్ అధికారి రాంచందర్‌నాయక్ పేరు ఖరారు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈయన ఇదివరకు వనపర్తి ఆర్డీఓగా పనిచేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు బాధ్యతలు తీసుకోనున్నారు. కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్ మంగళవారమంతా మున్సిపల్ కార్యాలయంలోనే ఉన్నారు. ఇన్‌చార్జి అధికారి వస్తే ఆయనకు చార్జి ఇచ్చి రిలీవ్ కావాలని వేచి చూశారు. రాత్రి 7 గంటల వరకు అధికారి పేరు ఖరారు కాకపోవడంతో ఆయన ఇంటికెళ్లిపోయారు. బుధవారం రాంచందర్‌నాయక్‌కు చార్జ్ ఇచ్చి రిలీవ్ కానున్నారు.

● **రాజకీయ ఒత్తిడిలతో వెనుకడుగు :**

పాలమూరు పురపాలిక కమిషనర్‌పై ఎప్పుడూ రాజకీయ ఒత్తిడి తీవ్రంగానే ఉంటుంది. ఇదివరకు గత దశాబ్దకాలంలో వీరభద్రరావు, దేవ్‌సింగ్‌నాయక్‌లిద్దరే సుదీర్ఘకాలం పాటు పనిచేశారు. మధ్యలో 5-6 మంది కమిషనర్లు పనిచేసినా అందరూ నెలలకాలంలోనే ఇక్కడినుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ప్రస్తుతం పాలమూరు మున్సిపాలిటీలో విజిలెన్స్ విచారణ కూడా జరుగుతోంది. దీనికి తోడు రాజకీయ ఒత్తిడిలు అధికంగా ఉండటంతో కొత్తగా కమిషనర్లు ఇక్కడకు రావడానికి జంకుతున్నారు. దీంతో కొన్నాళ్లు ఇన్‌చార్జిలతో నడిపించాలని ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కారణంగానే ఆర్డీఓ లక్ష్మీనారాయణ బాధ్యతలు తీసుకోవడానికి ఇష్టపడలేదు. ప్రాజెక్టుల భూసేకరణ పనుల్లోనే బిజీగా ఉన్నాననీ, కమిషనర్‌గా పూర్తి సమయం కేటాయించలేననే కారణం చెబుతున్నా రాజకీయ ప్రభావం కారణంగా వెనక్కి తగ్గారన్న ప్రచారం జరుగుతోంది.





రాంచందర్ నాయక్, పాలమూరు మున్సిపాలిటీ

అసిస్టెంట్ కమిషనర్ వెంకన్నకు అవకాశం ఉన్నా ఆయన కూడా అయిజ నగరపంచాయతీ కేసులో ఏ7 నిందితుడుగా ఉన్నారు. అందుకే ఆయనకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చేందుకు ఉన్నతాధికారులు ఆసక్తి చూపడం లేదు. పురపాలికలో ఎవరికి అధికారం ఇచ్చినా ఇదే పరిస్థితి ఎదురవుతుందని భావించిన ఉన్నతాధికారులు ఇతర శాఖల అధికారులను ఇన్‌చార్జిగా నియమిస్తేనే బెటరన్న అభిప్రాయంలో ఉన్నారు.

● **కోట్ల రూపాయాల పనులు :**

పాలమూరు మున్సిపాలిటీలో ప్రస్తుతం కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ నిధులు రూ.25 కోట్లతో పనులు జరుగుతుండగా, విలీన గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20 కోట్ల పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభం అయ్యాయి. రూ.7 కోట్లతో కళాభారతి, ఇతర గ్రాంట్ల నుంచి మరో రూ.30 కోట్ల పనులకు టెండర్లు నిర్వహించాల్సి ఉంది. ఇది కాక అనుమతి లేని కట్టడాలు, పన్నుల వసూలు వంటి ఎన్నో పనులు ఉన్నాయి. వీటన్నింటిని సక్రమించా నిర్వహించాలంటే కమిషనర్ సమర్థవంతంగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

తిరుమలకు సర్పంచ్ పాదయాత్ర


మేడ్చల్ నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న సర్పంచ్, భక్తులు

భూత్పూర్, జనవరి 2:శ్రీనివాసుడి కటాక్షం కోసం తిరుమల-తిరుపతికి 7వ సారి ఉప్పర్‌పల్లి సర్పంచ్ కె.రవీందర్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ గ్రామంవద్ద ఆయన కొద్దిసేపు ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. మేడ్చల్ జిల్లా షామిర్‌పేట మండలం ఉప్పర్‌పల్లి గ్రామానికి సర్పంచ్ గా ఉన్న తాను తిరుమల-తిరుపతికి వెంకటేశ్వరుడి కృపాకటాక్షం కోసం 7వ సారి పాదయాత్రగా వెళ్తున్నానన్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుతూ 7వ సారి తిరుమలకు నడచివెళ్తున్నట్లు పేర్కొన్నారు. భగవంతుని కృపా కటాక్షం పొందాలంటే ఆయన పెట్టే పరీక్షల్లో నెగ్గాలని, తాను గత ఆరుసార్లు తిరుమల పాదయాత్ర వెళ్లినప్పుడు గ్రామానికి, కుటుంబానికి ఎంతో మేలు జరిగిందని చెప్పారు. తనతోపాటు మిగిలిన భక్తులు కూడా వెంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమల పాదయాత్రకు వస్తున్నారన్నారు. డిసెంబరు 31న సొంత గ్రామం నుంచి పాదయాత్ర ప్రారంభించామని, ఈ నెల 12కల్లా శ్రీవారి దర్శనం చేసుకుంటామన్నారు. ప్రతి ఏటా ఇలాగే తిరుమల దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్నామని వివరించారు. ఆయన వెంట సాయిశంకర్, దేవదీక్షకులు సాయి, యాదగిరి, వెంకటేష్, మహేష్, రాజు, నవీన్, మహేష్‌రెడ్డి, శ్రీనివాస్ రమేష్ ఉన్నారు.

అంగన్ వాడి కేంద్రాల్లో ఆంగ్ల బోధన: కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 2 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో ఇక నుంచి ఆంగ్లంలో బోధన జరగాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంలోని అంగన్‌వాడి కేంద్రాలను (సంకె లేనివి) 2, 3 కలిపి ఒక కేంద్రంగా చేసి అందులో ఉన్న పిల్లలకు ఆంగ్లంలో బోధించాలని, అందుకు ప్రణాళికలను తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఇప్పటికే అంగన్‌వాడి టీచర్‌లకు స్త్రీ శక్తి ఎడ్యుకేషన్ కన్సల్టేషన్ ద్వారా ఇంగ్లీష్ మీడియంలో బోధించే శిక్షణ కార్యక్రమాన్ని ఇప్పించామని ఆయన పేర్కొన్నారు. తరగతి గదుల్లో చిన్న పిల్లలు ఎక్కువ సేపు కూర్చోలేక పోతారని, విద్యతో పాటు (క్రీడలు) ఆట, పాటలు నేర్పించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి జి.శంకరచారి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'మహనీయుల ఆశయ సదస్సును విజయవంతం చేయండి'


5కే రన్ నిర్వహిస్తున్న పీయూ విద్యార్థి సంఘాల నాయకులు

పాలమూరు యూనివర్సిటీ, జనవరి 2 : మహాత్మా సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని బుధవారం పీయూలో నిర్వహించే మహనీయుల ఆశయ సదస్సును విజయవంతం చేయాలని పీయూ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. మంగళవారం పీయూ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ఉదయం 7కు 5కే రన్ నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా గద్దర్, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, వీసీ రాజారత్నం వస్తున్నట్లు వారు తెలిపారు. మేధావులు, అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్, పూలే లాంటి దళిత, బహుజన మేధావులకు నివాళి అర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పృధ్విరాజ్, ఎస్ఎఫ్ఐ పీయూ అధ్యక్షుడు ఆంజనేయులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్, పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యుడిని పరామర్శించిన నిరంజన్‌రెడ్డి


శివశంకర్‌గౌడ్‌ను పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, జనవరి 2: సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వనపర్తి జిల్లా పెబ్బేరు ఎంపీటీసీ సభ్యుడు గుండ్రాతి శివశంకర్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. డిసెంబర్ 31రాత్రి జరిగిన గొడవలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతుండడంతో పరామర్శించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వారిని చట్టం శిక్షిస్తుందని ధైర్యంగా ఉండాలని చెప్పారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆయనతోపాటు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హరిశంకర్‌నాయుడు, చెలిమిల్ల సర్పంచ్ రామన్‌గౌడ్, అరుణ్ యాదవ్, రమేష్ తదితరులు ఉన్నారు.

[redacted] వార్తలు


స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు

ఘనంగా లక్ష్మీవెంకటేశ్వర స్వామి కల్యాణం

దేవరకద్ర, జనవరి 2: మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో వెలసిన మన్నెంకొండ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. కల్యాణానికి భక్తులు తరలి వచ్చి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటాచారి, మధుసూదన్ చారి, నిత్యానందచారి, తదితరులు పాల్గొన్నారు.


స్వామివారికి కల్యాణం జరిపిస్తున్న పూజారి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

LOANS

★ అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 81791 47174, 88869 84931

AJY_438657

సినిమాఛాన్స్

★ మా బ్యానర్‌లో నిర్మిస్తున్న వెబ్‌సిరీస్ మరియు కథాబలంతో ఉన్న సినిమాకి నూతన నటీనటుల ఎంపిక జరుగుచున్నది ఆసక్తి గల సం॥ఔట్ డోర్-7730864238

AJI-15934



AADHI'S NEURO PSYCHIATRY CLINIC

★ సెక్స్ సమస్యలు, ఆల్కహాల్, ఆందోళన సిగరేట్, డిప్రెషన్, గల అన్ని రకాల సమస్యలను చూడబడును. అడ్రస్ : శెట్టికాంప్లెక్స్ దగ్గర, మ.నగర్. సెల్ : 9704209001

AJJ:R

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ప్రభుత్వ ఆదేశానుసారం జిఎస్‌టి 5% అదనం
ప్రతి 4లైన్లకు 200/- రూ॥
3+1 Scheme
మూడు ప్రకటనలకు ఒక ప్రకటన ఉచితం
ప్రతి అదనపు లైను 45/- రూ॥
9985411175
9550413644
ఆంధ్రజ్యోతి
ఆఫీస్ : తిరుమలహిల్స్, మయూరి నర్సరి, గ్రా॥ అప్పన్నపల్లి, మహబూబ్‌నగర్

గుండె చెరువు

- నాలుగేళ్లుగా వెంటాడుతున్న వర్షాభావం
- ఎండి పోతున్న చెరువులు, కుంటలు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ఎంజీఎల్ఐ ద్వారా కొంత మేరకే ఊరట
- అచ్చంపేట డివిజన్లో కమ్ముకున్న కరువు


నీరు లేక ఉన్న మర్రికుంట చెరువు

అచ్చంపేట, జనవరి 2 : నల్లమల ప్రాంతంలో చినుకుజాడ కరువైంది. అచ్చంపేట డివిజన్ పై వరు ణుడు చిన్నచూపు చూస్తున్నాడు. నాలు గేళ్లుగా తీవ్ర వర్షాభావం నెలకొనడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. 2013 భారీ వర్షాల తర్వాత ఇక్కడ వానలు కరువయ్యాయి. దీంతో చెరు వులు, కుంటలు బోసిపోయి కనిపిస్తు న్నాయి. గత ఏడాది చివర్లో వర్షాలు బాగానే పడినా చెరు వుల్లో పెద్దగా నీరు చేరలేదు. అచ్చం పేట డివిజన్ లో 495 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఈ ఏడాది కురిసిన వర్షాలకు లింగాల మండలం గూడెం చెరువు మాత్రమే జలకళ సంతరించుకోగా, మిగి లిన చెరువుల్లోకి కొద్దిపాటి నీరు చేరింది. కానీ పది రోజుల్లోనే ఆ నీరు ఇంకిపోయింది.

ఎంజీఎల్ఐతో స్వల్ప ఊరట

గత ఏడాది చివరల్లో స్థానికంగా వర్షాలు కురవడం, ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో కృష్ణమ్మ పొంగి పొరలింది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి జూరాలకు వరద పోటెత్తింది. జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి గణనీయంగా నీరు చేరడంతో ఎంజీఎల్ఐ ద్వారా ఎత్తిపోశారు. ప్రాజెక్టు కాలువల ద్వారా నీటిని తరలించడంతో డివిజన్ లోని 32 చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ప్రధానంగా లింగాల మండలంలో 19 చెరువులకు ఎంజీఎల్ఐ ద్వారా కృష్ణానీరు చేరింది. బల్మూర్ మండలంలోని ఊరకుంట జల్కంచెరువు, పెద్ద చెరువులు, ఉప్పునుంతల మండలంలోని మర్రిపల్లి, ఉప్పునుంతల, ఇప్పర్‌పల్లి, గట్టుకాడిపల్లి, లక్ష్మాపూర్ చెరువులు కూడా కృష్ణ జలాలతో కళకళలాడుతున్నాయి. కాలువల నిర్మాణం లేకపోయినా వాగులు వంపుల ద్వారా తూడూరు, వెల్టూర్ చెరువుల్లోకి నీటిని వదిలారు. అయితే ఎంజీఎల్ఐ కాలువలు లేని చెరువులు మాత్రం వట్టిపోయాయి. అచ్చంపేట మండలంలో ఏ ఒక్క చెరువుకు కూడా కృష్ణా జలాలు అందే అవకాశం లేదు. అమ్రాబాద్, పదర మండలాలకు కృష్ణా నీరు చేరాలంటే మరో లిఫ్ట్ ఏర్పాటు చేయాల్సిందేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వెంటాడుతున్న వర్షాభావం

అచ్చంపేట నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో నాలుగేళ్లుగా వర్షాబావ పరిస్థితులు కొనసాగుతున్నాయి. దీంతో స్థానిక రైతులు మెంట్ట పంటలు సాగు చేస్తూ కాలం నెట్టుకొస్తున్నారు. ఈ ఏడాది వర్షాలు కొంత ఆశాజనకంగా కురిశాయి. డివిజన్లో గత మూడేళ్లతో పోల్చితే ఈ ఏడాది వర్షపాతం కొంత నయమని రైతులు చెప్తున్నారు. అయితే సీజన్ చివర్లో కురిసిన వర్షాలకు వేసుకున్న పత్తి చేలు దారుణంగా దెబ్బతిన్నాయి. సేకరించే సమయానికి పత్తి నల్లబారి చేతికందకుండా పోయింది. దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు నష్టపోయారు.



నీరు లేక వట్టిపోయిన సింగారం చెరువు

అన్ని చెరువులకు నీరు అందించాలి



కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అన్ని చెరువలకు నీరు పారేలా కాలువలు తవ్వి నీరు అందించాలి. కొన్ని చెరువులకు మాత్రమే నీరు అందించడం వల్ల మగతా రైతులు కాలువలను తీసి నీళ్లను మలుపు కుంటున్నారు. ప్రధాన కాలువల నుంచి రైతుల పొలాల వద్దకు ఉప కాలువలు తవ్వాలి. **- రాంరెడ్డి రైతు కొరటికల్**

కాలువలు తవ్వి నీళ్లందించాలి



కాలువల ద్వారా కురవ కిందోళ్లకు నీరు ఇస్తున్నారు. మాకు మాత్రం ఏం చేస్తలేరు. అమ్రాబాద్ మండలంలా నాలుగేళ్ల అవుతుంది. వానలు లేవు, చెరువు, కుంటలు నిండుతలేవు. ఓట్లప్పుడు మాత్రమే అవ్విచేస్తాం, ఇవి చేస్తాం అంటారు. ఏం చేస్తలేరు. **- బాలస్వామి, అమ్రాబాద్**

లిఫ్ట్ ఏర్పాటు చేయాలి



అమ్రాబాద్ మండలానికి లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీరందించాలి. చెరువులు, కుంటలు నీళ్ల లేక ఎండిపోయాయి. బోర్లు పని చేస్తలేవు. ఏం చేయల్నో ఏమో. చెరువులు, కుంటలు నింపేటట్లు ఏమైనా చేస్తే తప్పా ఇక్కడ బతికేది కష్టం. **- నిరంజన్, అమ్రాబాద్**

మా ఊరి చెరువు నింపాలి



వానలు లేక చెరువులు నిండుతలేవు. మా మండలంల్లోని కొన్ని చెరువులకే నీళ్ల పోతున్నాయి. మా నర్సాయపల్లి చెరువులకు కాలువ తవ్వి నీళ్ల వచ్చేటట్టు చేస్తే బాగుంటది. మూడేండ్ల తర్వాత ఈ ఏడాది కురిసిన వర్షంతో మా చెరువులకు కొన్ని నీళ్ల వచ్చినాయి. **- కేతావత్ శంకర్, నర్సాయపల్లి**


కాలం ఐతలేదు



వెనుకటిలాగా కాలం సరిగా ఐతలేదు. అందుకే చెరువు, కుంటలు నిండుతలేవు. సర్కార్ అన్ని చెరువలకు నీళ్ల వచ్చేటట్లు చేయాలి. వానలు పడితే వాటంతట అవే నిండుతాయి. కానీ వానలే పడ్తలేవు. **- బాలస్వామి, బల్మూర్**

- డిసెంబర్ చివరలో ఏరులై పారిన మద్యం
- మూడు నెలల్లో రూ.366.18 కోట్ల విక్రయాలు
- గతేడాది కన్నా రూ. 67.78 కోట్ల అధికం
- డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నా ఆగని సేల్స్
- నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ గదులు.. జోరుగా బెల్ట్ దుకాణాలు

నాలుగు రోజులు.. రూ. 22.70 కోట్లు



మహబూబ్‌నగర్, జనవరి 2: ఉమ్మడి జిల్లాలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో రూ.366.18 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అంటే సగటున నెలకు రూ.122.06 కోట్ల మద్యం తాగుతున్నారు. గతేడాది 2016 అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో రూ.298.45 కోట్ల విక్రయాలు జరిగాయి. ఈ లెక్కన గతేడాదితో పోలిస్తే మూడు నెలల్లో రూ.67.78 కోట్ల విక్రయాలు అధికంగా జరిగాయి. సాధారణంగా వింటర్ సీజన్ లో మద్యం విక్రయాలు ఎక్కువగా ఉంటాయి. అక్టోబర్‌లో దసరా సీజన్ , డిసెంబర్ చివరి వారంలో పెద్ద ఎత్తున విక్రయాలుంటాయి. నవంబర్‌లో కార్తీక మాసం ఎఫెక్ట్‌తో సేల్స్ తక్కువగా ఉంటాయన్న విషయం గణాంకాలను బట్టి తెలుస్తోంది.

ఊరూరా బెల్ట్ దుకాణాలు

మద్యం సేల్స్ విపరీతంగా పెరగడంలో బెల్ట్ దుకాణాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. వీటిపై తూతూమంత్రంగా దాడులు చేసి, వదిలేయడం వల్ల గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మద్యాన్ని కొనుగోలులో చేస్తున్న వారిలో 50 శాతానికిపైగా యువతనే ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మద్యం విక్రయాలు పెద్ద ఎత్తుననే జరుగుతున్నాయి.

డిసెంబర్ చివరిలో రూ.22.70 కోట్లు

డిసెంబర్ 31 వేడుకల నేపథ్యంలో చివరి నాలుగు రోజుల్లో రూ.22.70 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది డ్రంకెన్ తనిఖీలు పెద్ద ఎత్తున చేస్తామని, తాగి రోడ్లమీదికి వస్తే లోపలేస్తామని ప్రచారం చేసినా మందుబాబులు అవేమి పట్టించుకోకుండా తెగ తాగేశారు. రోజూ రూ.5.50 కోట్ల చొప్పున లిక్కర్ విక్రయాలు జరిగాయంటే మందుబాబులు ఏమేర జల్సా చేస్తున్నారో స్పష్టమౌతోంది.

మద్యం సేల్స్(రూ.కోట్లల్లో)

నెల	2016లో	2017లో	తేడా
అక్టోబర్	114.83	129.76	14.93
నవంబర్	87.92	114.83	26.91
డిసెంబర్	95.70	121.59	25.89
మొత్తం	298.45	366.18	67.73

పర్మిట్‌లు పక్కదారి

వైన్స్‌లకు పర్మిట్‌రూమ్ తప్పనిసరి. ఈ ఏడాది లైసెన్స్ ఫీజులోనే రూ.2 లక్షలు అధికంగా ఫీజు నిర్ణయించారు. వైన్స్‌ల పక్కన ఏర్పాటు చేస్తున్న పర్మిట్ రూమ్‌లను బార్‌లను తలపిస్తున్నాయి. వీటిలో కేవలం నిలబడి తాగడానికేనని నిబంధనలు ఉన్నాయి. గది పొడవు, వెడల్పు కూడా 10/10 అడుగులు ఉండాలి. ఈ నిబంధనలను వ్యాపారులు తోసిరాజని బార్‌లను తలపించేలా పెద్ద గదులను ఏర్పాటు చేసుకుని, సిట్టింగ్‌లను ఏర్పాటు చేశారు. ఫుడ్ సరఫరా చేస్తున్నారు. వైన్స్‌ల ముందే మటన్ , చికెన్ దుకాణాలను ఏర్పాటు చేసి, పర్మిట్ గదుల్లోకి ఫుడ్ సరఫరా చేస్తున్నా ఎక్సైజ్ శాఖ చోద్యం చూస్తోంది. ఒక్కో పర్మిట్ గది వద్ద వందల సంఖ్యలో వాహనాలు ఆపుతున్నారంటే ఏ స్థాయిలో పర్మిట్ గదులను ఏర్పాటు చేస్తున్నారో అర్థమవుతోంది.

- 24 గంటల కరెంటు సరఫరాపై రైతుల విముఖత
- ఆందోళనకు కారణమవుతున్న ఆటోమెటిక్ స్టార్టర్లు
- వాటిని తొలగించేలా అవగాహన కల్పించని యంత్రాంగం
- నిరంతరం నడుస్తున్న బోర్లు.. వృథా అవుతున్న నీరు

నిరంతరంపై ఆందోళన

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి, జనవరి 2: వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై రైతాంగం నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం గొప్ప ఆలోచనే అంటున్న వారు ఆటోమేటిక్ స్టార్టర్లతో ఆందోళన చెందుతున్నారు. కరెంటు వచ్చి పోయే రోజుల్లో అనివార్యంగా ఏర్పాటు చేసుకున్న ఆటో స్టార్టర్లను తొలగించకపోవడంతో ఇప్పుడు 24 గంటలు పంపులు నడిస్తే భూగర్భ జలాలు ఖాళీ అవడమే కాకుండా నీరంతా వృథాగా పోతుందనే ఆందోళన చెందుతున్నారు. పాలమూరు జిల్లాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఒక రోజు ముందుగానే నిరంతర కరెంటు సరఫరా ఆరంభమైంది. ఈ కారణంగా కావలసిన నీటికన్నా అధికంగా పారి, పొలాలు దాటి, కాల్వలుగా మారి, చెరువులను తలపిస్తోంది. మహబూబ్‌నగర్ రూరల్ మండలం పాలకొండ, ఎనుగొండ తదితర ప్రాంతాల్లోని రైతులు 24 గంటల కరెంటుని వ్యతిరేకిస్తున్నారు. తమకు 9 గంటల కరెంటు ఇస్తేనే బాగుంటుందని అంటున్నారు.


సమైక్య రాష్ట్రంలో కష్టాలు: తెలంగాణ ఆవిర్భావానికి మునుపు రైతాంగానికి కరెంటు కష్టాలు అన్నీ, ఇన్నీ కావు. ఏడుగంటల కరెంటు.. అదీ రెండు విడతలుగా ఉండేది. ఏ అర్ధరాత్రో, అపరాత్రో సాగుకు కరెంటు వదిలేవారు. దీంతో రాత్రిళ్లు బోర్లు వేసుకునేందుకు వెళ్లి కరెంటు షాకుతో తనువు చాలించిన అన్నదాతలు ఎంతో మంది ఉన్నారు. తొమ్మిది గంటల కరెంటు వచ్చినా అది కూడా సరిగ్గా ఇవ్వలేదు. కోతలతో రైతాంగం జీవనం అస్తవ్యస్థమైంది. పాడైన ట్రాన్స్ ఫార్మర్లను బాగుచేసుకునేందుకు రైతులే సొంత వాహనాల్లో, లేకపోతే చందాలేసుకొని తీసుకెళ్లేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిస్థితి మారిపోయింది. మొదట్లో పగటి పూట తొమ్మిది గంటల సరఫరా ఇచ్చారు. ఇప్పుడు 24 గంటలు సరఫరా చేస్తుండడంతో ఎప్పుడు కావలసి వస్తే అప్పుడు వాడుకునే అవకాశం ఉంది

ఆటో స్టార్టర్ల వినియోగంతో వృథా అవుతున్న నీరు: గతంలో ఎప్పుడు కరెంటొస్తుందో తెలిసేది కాదు. దాంతో కరెంటు వచ్చినప్పుడు పొలం వద్ద ఉన్నా లేకున్నా మోటర్లు నడిచేందుకు వీలుగా రైతులు ఆటో మేటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకున్నారు. అప్పట్లో తొమ్మిది గంటలకే లోబడి సరఫరా చేస్తుండడంతో ఆ సమయమంతా మోటర్ నడిచినా భూగర్భ జలాలలో పెద్దగా మార్పుడేంది కాదు. ఇప్పుడు కరెంటు నిరంతరం సరఫరా చేస్తుండడంతో బోర్లు కూడా నిరంతరం నడిస్తే భూగర్భ జలాలు అడుగంటి పోతాయనే ఆందోళన వ్యక్తమౌతోంది. ఈ పరిస్థితిలో రైతులంతా ఆటో స్టార్టర్లు తొలగించుకొని, ఆన్ ఆఫ్ స్టార్టర్లను ఏర్పాటు చేసుకోవాలి. అయితే ఈ విషయంలో రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించకపోవడంతో ఆటోస్టార్టర్లను తొలగించకుండానే మోటర్లు నడిపిస్తున్నారు. దీంతో నీరు వృథా అవుతోంది.

అవగాహన కల్పించడంలో వైఫల్యం: ఇటు వ్యవసాయ అధికారులు గానీ, అటు విద్యుత్ అధికారులు గానీ రైతులను ఆటో స్టార్టర్లు తొలగించుకోవాలని కనీసం చెప్పిన పాపాన పోలేదు. 24 గంటల సరఫరాతో రైతులకు ఎప్పుడు అవసరం ఉంటె అప్పుడు బోర్లు పెట్టుకునే అవకాశం ఉంది. ఆ దిశగా రైతుల్ని సన్నద్ధం చేయకపోవడంతో వారంతా ఇప్పుడు 24 గంటలొద్దు.. తొమ్మిది గంటలే ముద్దు అని అంటున్నారు. కొందరు రైతులు 600 అడుగుల లోతువరకు బోర్లు వేశారని, ఇప్పుడు 24 గంటలు బోర్లు నడిస్తే తక్కువ లోతులో ఉన్న బోర్లు ఎండిపోతాయని వాపోతున్నారు. 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని చెబుతున్న అధికారులు తమను సమాయత్తం చేసే విషయంలో చొరవ చూపడం లేదని చెబుతున్నారు. 9 గంటల సరఫరా సమయంలో 13 మిలియన్ యూనిట్ల వినియోగం ఉంటే, ఇప్పుడు 16 వేల మిలియన్ యూనిట్లకు పెరిగిందనీ, వేసవిలో 20 వేల వరకు డిమాండ్ ఉండవచ్చనే అంచనాతో ఉన్నామని అధికారులు చెబుతున్నారు.


నీరు ఎక్కువ అవడంతో చెరువును తలపిస్తున్న మడి

రెండు విధాలా నష్టమే



24 గంటల కరెంటుతో మాకు, అటు ప్రభుత్వానికి రెండు విధాలా నష్టమే. మోటర్లు ఆగకుండా నడవడంతో బోర్లలో నీళ్ల అయిపోతున్నాయ్. మాబోరు ఇప్పటికే ప్రెషర్ తగ్గింది. రైతులెవరూ స్వచ్ఛందంగా మోటర్లు ఆపుకునే పరిస్థితిలేదు. ఎవరికి వారు పోటీలు పడి మోటర్లు నడపుతారు. కరెంటు పగటిపూట 9 గంటలు నిరంతరంగ ఇస్తే సరిపోతుంది.
- నరసింహులు, రైతు, పాలకొండ

12 గంటల నాణ్యమైన కరెంటు చాలు



24 గంటల కరెంటు వల్ల నీళ్లన్నీ వృథా అవుతున్నాయి. గతంలో రాత్రి, పగలు ఇబ్బందులు పడలేక ఆటో స్టార్టర్లకు వేసుకున్నారు. రైతులెవరూ స్వచ్ఛంగా కరెంటు ఆపుకునే పరిస్థితి లేదు. 12 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలి. **- రాజేశ్, రైతు**

ఆటంకాల్లేకుండా చూస్తున్నం



ప్రభుత్వ ఆదేశం మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. రెండు రోజుల ముందునుంచే సిస్టమ్ స్టడీ కోసం 24 గంటల సరఫరా ఇచ్చి, ఆటంకాలు గుర్తించి సరిచేశాం. ఉమ్మడి జిల్లలో దాదాపు 2.40 లక్షల వ్యవసాయ కనెక్షన్లున్నాయి. ఈ సరఫరాతో వినియోగం 20 శాతం పెరిగింది. ప్రస్తుతం 16.23 మిలియన్ యూనిట్ల వినియోగం జరుగుతోంది. వేసవిలో ఇదికాస్తా 20 మిలియన్ యూనిట్లు అయ్యే అవకాశముంది.
-రాముడు, ఎస్ఈ


కాలువలో పడిపోయిన నీటి ప్రవాహం

వరికి వారాబందీ

- ఇప్పటికే నారు మళ్లు సిద్ధం
- నాట్లు వేయడమే ఆలస్యం
- నాలుగు రోజులకోసారి నీటి విడుదల
- ఆందోళనలో జూరాల రైతులు
- పీజేపీ అధికారులతో వాగ్వాదం

గద్వాల రూరల్, జనవరి 2: జూరాల ప్రాజెక్టు ఉమ్మడి జిల్లాకు వరప్రదాయిని అని చెబుతారు. కానీ నడి గడ్డకు మాత్రం తీవ్ర అన్యాయం జరుగుతోంది. రైట్ మెయిన్ కెనాల్ పరిధిలో 36,500 ఎకరాల ఆయకట్టు ఉండగా ఈ ఏడాది రబీ సాగుకు అధికారులు 16,646 ఎకరాలకు సాగు నీరు అందించడానికి ఐఏబీ సమావేశంలో నిర్ణయించారు. డిసెంబర్ 10వ తేదీ నుంచి మార్చి 30వ తేదీ వరకు ఆరుతడి పంటలకు నీళ్లను విడుదల చేస్తామని అధికారులు ప్రకటించారు. అయితే కాలువ కింది పొలాలు ఆరుతడి పంటలు పండవని రైతులంతా నారుమళ్లు పోశారు. ఇప్పుడు అవి నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నాయి. అయితే అధికారులు వారాబందీ ప్రకారం నాలుగు రోజులు వరుసగా నీళ్లను వదలడం, మరో నాలుగు రోజులు బంద్ పెట్టడంతో కరిగెట్లను చేయడానికి నీళ్ల అందక రైతులు అయోమయంలో పడ్డారు. మంగళవారం తెలుగోనిపల్లి, లత్తిపురం, బీరోలు, అనంతాపురం గ్రామాలకు చెందిన రైతులు ఎస్ఈ, ఈఈ కార్యాలయాలకు రాగా వారు వీడియో కాన్ఫరెన్స్ ఉందని వెళ్లి పోవడంతో ఉన్న డీఈతో వాగ్వాదానికి దిగారు. కరిగెట్లు (వ్యవసాయం) అయిపోయేంత వరకు నీళ్లన్న ఇవ్వండి లేదంటే ప్రాజెక్టు కాలువనైనా మూయించండి అంటూ నిలదీయడంతో ఎస్ఈతో మాట్లాడి చెబుతామని డీఈ చెప్పడంతో సంతృప్తి చెందని రైతులు ప్రాజెక్టుపై ధర్నాకు దిగడానికి సమాయత్తం అవుతున్నారు.

అవగాహన కల్పించని అధికారులు

జూరాల ప్రాజెక్టు కింద రబీలో ఆరుతడి పంటలకు మాత్రమే నీళ్లను విడుదల చేస్తామని పేపరు ప్రకటన చేసిన అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిండంలో విఫలయమయ్యారు. ఎక్కడ కూడా టాం..టాం.. వేయించలేదు. సమావేశాలు చేసి రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించలేదు. వరి సాగు వైపే మొగ్గ చూపారు. అలవాటుగా వరి సాగుకు నారుమళ్లను పోసుకున్నారు. అంతేకాకుండా కాలువ కింద ఉన్న పొలాలు వరి తప్ప మరో పంట పండవు. దీంతో రైతు తప్పని పరిస్థితిలో నారుమళ్లు పోసుకున్నారు. అంతే కాకుండా జూరాలకు సీఫేజ్ వాటర్ వెయ్యి క్యూసెక్కుల పైగా వస్తుండటంతో అధికారులు కూడా రైతులను వారించలేక పోయారు. ఇప్పుడు నీటి విడుదలలో ఆంక్షలు పెడుతుండటంతో వరి సాగు చేయాలా..? వద్దా..? అనే స్థితికి రైతు వచ్చారు. అధికారులు ఖరాకండిగా చెబితే క్రాఫ్ హాలిడే ప్రకటించుకుంటామని చెబుతున్నారు.

ప్రధాన కుడి కాలువకే ఈ పరిస్థితా..?

జూరాలకు ప్రధాన కుడికాలువ జోగులాంబ గద్వాల జిల్లాలో ఉంది. దీని కింద రబీలో స్థిరీకరించిన ఆయకట్టు కూడా చాలా తక్కువగా (16,646 ఎకరాలు) ఉంది. ఈ కాలువ రైతులకు మాత్రమే నీళ్లందక కరిగెట్లు చేసుకోవడం లేదని, ఎడమ కాలువ కింద విపరీతంగా వరి సాగు జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. పూర్తి హక్కు ఉన్న తమకే ఈ పరిస్థితి తెస్తే ఎలాగంటూ ప్రశ్నిస్తున్నారు. అక్కడ అడిగే రాజకీయ నాయకులు ఉన్నందుకేనా అధికారులు అక్కడి కాలువకు నీళ్లిచ్చి తమకు అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో నీళ్ల ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు. నీళ్ల ఇవ్వని పక్షంలో ప్రాజెక్టు కాలువ గేట్లు మూసేయాలని క్రాఫ్ హాలిడే ప్రకటించుకుంటామని వారు అంటున్నారు.


కరిగెట్లకు నోచుకోకుండా ఉన్న వ్యవసాయ పొలాలు

నారుమళ్లకే నీళ్లందడం లేదు:



నాకు పది ఎకరాల భూమి ఉంది. నేను నారుమళ్లు పోశాను. నాటుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే నారుమళ్లకు నీరు పారించడానికే నానా కష్టాలు పడుతున్నాను. నాట్లు వేసిన తర్వాత నీళ్ల అందకపోతే నష్టపోతానని భయం వేస్తోంది.. అందుకే అధికారులు నాట్లు వేయకముందే ఏదో విషయం తేల్చి చెప్పాలి. **- రాముడు రైతు అనంతాపురం**


వరి తప్ప మరో పంట పండదు



నాకు రెండెకరాలు మాత్రమే ఉంది. నా పొలం వరితప్ప మరోటి పండదు.. అధికారులు ఆరుతడి పంటలు వేయాలి అంటారు.. మరి నా పొలం పండుతుందా..? నారు పోసుకున్నాను కరిగెడు చేద్దామంటే నీళ్ల అందడం లేదు. అధికారులు వచ్చి చూడరు.. మేము నాట్లు వేయాల వద్దా చెప్పరు.
- నాగరాజు రైతు లత్తిపురం

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లిష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లిష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాథ్రీబ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్నీ సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



మహబూబ్‌నగర్

మణికొండలో నేడు గ్రామసభ

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 2: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మణికొండలో భూ ప్రక్షాళనపై రెండవ విడత గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ పి.శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరైతు గ్రామసభకు హాజరు కావాలని సూచించారు. నేడు రామచంద్రాపూర్‌లో జరిగే గ్రామసభను గురువారంకి వా యిదా వేసినట్లు ఆయన తెలిపారు.

గండీడ్ మండల సర్పంచుల నంబర్లు

బల్సురగొండ	9603246976
చిన్నవార్వల్	9833176072
చౌదర్‌పల్లి	9704372897
గాదిర్యాల్	9553396359
గండీడ్	9490019163
జానంపల్లి	9441239085
జక్లపల్లి	9177150739
జిన్నారం	9848937355
జూలపల్లి	9701431812
కొమిరెడ్డిపల్లి	9959016408
కొండాపూర్	8501897534
మహ్మదాబాద్	7842558208
మంగంపేట్	9948843713
ముకర్లబాద్	9000184799
పగిడ్యాల్	9705639994
పెద్దవార్వల్	9553144348
రంగారెడ్డిపల్లి	8499820945
రుసుంపల్లి	9704759114
సల్కర్‌పేట	8096310980
షేక్‌పల్లి	9440007823
వెంకట్‌రెడ్డిపల్లి	8096508901
వెన్నచెడ్	9440094655

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

మూడురోజుల పాటు

కొనసాగిన భజనలు

హన్వాడ, జనవరి 2: మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడు రోజులపాటు భక్తులు భజనలు చేశారు. ఆలయ చైర్మన్ పాండురంగాచార్యులు ఎనమిదేళ్లుగా ఆలయంలో యజ్ఞాలు, హోమాలు నిర్వహిన్నారు. ప్రతి పౌర్ణమి రోజు వేడుకలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేస్తుంటారు. ప్రత్యేక సందర్భాల్లో టీటీడీ వారిచే భజనలు చేయిస్తుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మంగళవారం మండలంలోని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మత్స్య సహకార గర్జన వాల్‌పోస్టర్ విడుదల

గండీడ్, జనవరి 2: శంషాబాద్‌లో ఈ నెల 5న నిర్వహించనున్న మత్స్య సహకార మహాగర్జనను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గండీడ్ మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, అదే విధంగా జల వనరులపై పూర్తి హక్కు మత్స్యకారులకే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారునికి నెలకు రూ. 3వేలు పింఛన్ అందించాలనే పతు డిమాండ్లతో చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సభకు గండీడ్ మండలం నుంచి మత్స్యకారులందరు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింహులు, వెంకటేష్, ఆంజనేయులు, భీమయ్య, రాములు, హన్మంతు, ఆశన్న, కృష్ణయ్య, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మత్స్య సహకార సంఘం నాయకులు

సంక్షిప్త వార్తలు

హైదరాబాద్‌కు తరలిన సురేందర్‌రెడ్డి మద్దతుదారులు

హన్వాడ, జనవరి 2: హన్వాడ జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, అతని కుమారుడు సురెందర్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో మండలం నుంచి వారి మద్దతుదారులు భారీగా తరలివెళ్లారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

హన్వాడ, జనవరి 2: పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించేందుకు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి మౌనికరెడ్డి సూచించారు. మంగళవారం అయోధ్యనగర్, కిష్టంపల్లి గ్రామాల్లో శిబిరాలను నిర్వహించి పశువులకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. 12వ తేదీ వరకు ఈ శిబిరాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

గ్రామాన్ని శుభ్రంగా ఉంచుదాం

హన్వాడ, జనవరి 2: దాచకపల్లి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుదామని సర్పంచు వెంకటమ్మ అన్నారు. మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు మరుగుదొడ్డిని నిర్మించి వాడుకుంటే గ్రామం స్వచ్ఛతగా వివరించారు. ఇప్పటికే గ్రామంలో 90 శాతం మరుగుదొడ్లు పూర్తి చేశామన్నారు. ప్రజలు గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిల్ప, గ్రామ పెద్దలు వెంకటయ్య, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

గండీడ్, జనవరి 2: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందటుందని ఎస్సై సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఏటీఆర్ ఉన్నత పాఠశాలలో క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో విద్యార్థులకు చక్కటి విద్యను అందించి వారి భవిష్యత్తు రంగానికి పునాదులు వేయాలన్నారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించడం వల్ల వారిలోని ప్రతిభను బయటికి తీయొచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు శివరాజు, బాలరాజు, శివకుమార్, జయరాణి, యూసుఫ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూరికార్డుల ప్రక్షాళన సర్వేను వినియోగించుకోండి

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటకు రూ. 4000 ఇచ్చేందుకు, పాత రికార్డుల నవీన కరణకు చేయిస్తున్న భూ ప్రక్షాళన సర్వేను రైతులు వినియోగించుకోవాలని ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాచన్‌పల్లి, ఓబులాయపల్లి గ్రామాల్లో 2వ విడత గ్రామ సభలు నిర్వహించారు.

గ్రామ పంచాయతీలోనే టేకు మొక్కలు



గ్రామ పంచాయతీ ఆవరణలో నిల్వ ఉంచిన టేకు స్టమ్స్

హన్వాడ, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు టేకు మొక్కలను పంపిణీ చేశారు. అయితే కొత్తపేట గ్రామంలో మూడు సంచుల్లో దాదాపు 10వేల టేకు మొక్కలు (స్టమ్స్ నాటే కట్టెలు)లను పంపిణీ చేశారు. అయితే వాటిని నాటకపోవడంతో పూర్తిగా ఎండిపోయాయి. మూడు రోజుల్లో నాటాలని మూడు నెలల క్రితం గ్రామాలకు పంపిణీ చేస్తే అవి వృథాగా ఉండిపోయాయి. వ్యవసాయాధికారులు పూర్తిస్థాయి బాధ్యతతో వాటిని నాటాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మొక్కలు ఎండిపోయాయి. రైతులు ఎవరూ ఆసక్తి చూపకపోవడం వల్లే కార్యాలయంలోనే అవి ఎండిపోయాయని స్థానిక సర్పంచు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

గండీడ్, జనవరి 2: కొత్త సంవత్సరం కానుకగా రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరాను అందిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో మండలంలోని నంచర్ల గ్రామంలో రైతులు హర్షం వ్యక్తం చేసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ 24 గంటల విద్యుత్ ను అందిస్తుందన్నారు. రైతులు పంటలు విస్తారంగా పండించుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతులు గోపాల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, మానునాయక్, వెంకట్‌రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కిష్టయ్య, బిక్షపతి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఉమ్మడి జిల్లా గిరిజన అధ్యక్షుడు రవీందర్‌నాయక్

గండీడ్, జనవరి 2: యువకులు క్రీడారంగాల్లో రాణించాలని ఉమ్మడి జిల్లా గిరిజన అధ్యక్షుడు రవిందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కీకర్లబండ తండాలో సేవాలాల్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల తండాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువకుల్లో నూతన ఉత్తేజం, స్నేహాభావం పెంపొందుతాయన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలతో పాటు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. అదే విధంగా క్రీడల వల్ల యువతలో శరీర ధారుఢ్యం పెంపొందడంతో పాటు భవిష్యత్ లో వివిధ ఉద్యోగాల్లో అవకాశాలు పొందే ఆస్కారం ఉంటుందన్నారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులను తమ స్వంత నిధులతో అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రేక్యా, సోమ్లా, సంతోష్, రాంచందర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

- జాతీయ స్థాయి పర్వతారోహణకు ఎస్‌ఎల్‌డీసీ క్యాడెట్
- అథ్లెటిక్స్‌కు పీఈటీ
- ప్రతిభచాటిన విద్యార్థులకు హోం మంత్రి బహుమతుల ప్రదానం

నారాయణపేటరూరల్, జనవరి2: మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలోని సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ ఎన్. కాంతు జాతీయస్థాయి పర్వతారోహణకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యభాస్కర్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి జైపాల్‌రెడ్డిలు మంగళవారం ఒక్రపకటనలో తెలిపారు. కళాశాలలో బీఎస్సీ(బీజడ్‌సీ) తృతీయ సంవత్సరం చదివే ఈవిద్యార్థి నేటినుంచి ఈనెల 13వరకు అస్సాంలోని దీపమడ్ గ్రామ అటవీ ప్రాంతంలో నిర్వహించే జాతీయ స్థాయి పర్వతారోహణ శిబిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లానుంచి కళాశాల స్థాయిలో పాల్గొంటాడని తెలిపారు. ఎన్.కాంతు జాతీయ స్థాయి పర్వతారోహణకు ఎంపిక కావడం పట్ల కళాశాల కరస్పాండెంట్ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.


ఎన్. కాంతు

అథ్లెటిక్స్‌కు పీఈటీ అనంతరసేన

కోస్గి రూరల్, జనవరి 2: డిసెంబర్ 29 ,30 తేదీలలో మంజీర్యాల జిల్లా బెల్లంపల్లిలో మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభకనబరిచి మాస్టర్స్ అథ్లెటిక్స్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అనంతర సేన మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.


అనంతరసేన

బెంగళూరులోని పోటీలకు..


కృష్ణయ్యను అభినందిస్తున్న దృశ్యం

నవాబ్‌పేట, జనవరి 2: ఫిబ్రవరి 21 నుంచి 25వరకు బెంగళూర్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు గీతాంజలి పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణయ్య ఎంపికయ్యాడు. డిసెంబరు 28 నుంచి 30 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీల్లో కృష్ణయ్య పాల్గొని 10కేఎం, 5కేఎం, 1500 మీటర్స్, 400మీటర్స్ పరుగుపందెంలో మూడు గోల్డ్, ఒక సిల్వర్ పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జహీర్‌అక్తర్ తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు..

గోపాల్‌పేట, జనవరి2: రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో టైనిటోయిస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి బహుమతులను కైవసం చేసుకున్నారు. డిసెంబరు29, 30,31 మూడు రోజుల పాటు షాద్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో గోపాల్‌పేట టైని టోయిస్ పాఠశాల విద్యార్థులు వివిధ క్రీడల్లో 48 మంది పాల్గొన్నారు. 50 మీటర్ల పరుగు పందెంలో 4వ తరగతి విద్యార్థి గణేష్ పాల్గొని మొదటి బహుమతి గెలుపొందగా, 200 మీటర్ల పరుగు పందెంలో నవీన్, గాయిత్రిలు బహుమతులు గెలుపొందారు. ఈ క్రీడలకు ముఖ్య అతిధిగా మంత్రి నాయిని నరసింహ్మారెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, సర్పంచు, విద్యార్థులను అభినందించారు.



బహుమతులు గెలుపొందిన విద్యార్థులు

అథ్లెటిక్ పోటీలకు..

కొత్తకోట జనవరి 2: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న చంద్రశేఖర్‌గౌడు మాస్టర్ల జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో గతనెల 29, 30వ తేదిలల్లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని హమర్‌తో విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకం అందుకున్నారు. అలాగే ఫిబ్రవరి 21 నుండి 25 వరకు బెంగుళూరు నగరంలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు చంద్రశేఖర్‌గౌడును మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనోరంజని మండల విద్యాధికారి కృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం అభినందించారు.


పోటీలకు ఎంపికైన పీఈటీ

మద్దతు ధర కోసం కంది కర్షకుల ఆరాటం


హాకా కేంద్రం వద్ద టోకెన్ల కోసం బారులు తీరిన రైతులు

నారాయణపేట, జనవరి 2: నాఫేడ్ ఆధ్వర్యంలో హాకా ద్వారా ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన కందికి మద్దతు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. డిసెంబర్ నుంచి జనవరి 31వరకు కందులను మద్దతు ధరకు సేకరించాలని నాఫేడ్ నిర్ణయించింది. గడువును మార్చి నెలాఖరు వరకు పొడగించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్‌కు మార్కెటింగ్ శాఖ మంత్రి హరీష్ రావ్ ఇటీవల లేఖ కూడా రాశారు. మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో 32 హాకా కొనుగోలు కేంద్రాలకు గాను 25 కేంద్రాలను ప్రారంభించారు. డిసెంబర్ రెండోవారంలో ఆలస్యంగా ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలు సిబ్బంది కొరత, వరుస సెలవులు, గన్నీ బ్యాగుల కొరత వంటి కారణాలతో ఆశించిన మేర రైతుల నుంచి కొనుగోళ్లు జోరందు కోలేదు. వారంలో శని, ఆది వారాల్లో కేంద్రాలు మూత పడుతుండడంతో ఐదు రోజుల పాటే కంది కొనుగోళ్లు కొన సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలలో కందుల తూకాలతో కొనుగోళ్లు ఊపందు కుంటున్న తరుణంలో గడువు ఈ నెలాఖరు వరకే ఉండడంతో మద్దతు ధర ఏమేరకు అందుతుందో అన్న సంశయం అన్నదాతల్లో నెలకొంది. కొనుగోళ్ల గడువును మార్చి నెలాఖరు వరకు పెంచి రైతుల నుంచి కందులను సేకరించి మద్దతు ధరను అందించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని అన్నదాతలకు అండగా నిలవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 18 కొనుగోలు కేంద్రాలకు గాను 17 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఒక్క నంచర్లలో మాత్రం కొనుగోలు కేంద్రం ప్రారంభించాల్సి ఉందన్నారు. గద్వాల జిల్లాలో ఒకటి, వనపర్తి జిల్లాలో అలంపూర్, నాగర్ కర్నూల్ జిల్లాలో ఒకటి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సి ఉందని డీఎం గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కందులు నేరుగా కొనుగోలు చేసేలా కాంటాలు, సిబ్బందిని పెంచి రైతులకు బాసటగా హాకా సిబ్బంది నిలవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

అండర్ పాస్ కోసం రాజీనామాకైనా సిద్ధం


మాట్లాడుతున్న సర్పంచ్ బుక్క వెంకటేశం

జడ్చర్ల అర్బన్, జనవరి 2: జడ్చర్ల జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మాణం కోసం అవసరమైతే తన సర్పంచ్ పదవికి సైతం రాజీనామా చేస్తానని కావేరమ్మపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బుక్క వెంకటేశం పేర్కొన్నారు. మంగళవారం కావేరమ్మపేట పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందే అక్కడికి చేరుకున్న గ్రామ యువకులు రోడ్డు మూతను నిరసిస్తూ, అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. గ్రామసభ జరుగుతున్నంత సేపు ఎండలో నేలపై కూర్చొని నిరసన తెలిపారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో వాగ్వాదానికి దిగారు. స్పందించిన సర్పంచ్ బుక్క వెంకటేశం మాట్లాడుతూ అండర్‌పాస్ లేకపోవటం మూలంగా తన సొంత సోదరిని పోగొట్టుకున్నానని, ఈమధ్యనే పక్క గ్రామాలకు చెందిన మరో నలుగురు మృత్యువాత పడ్డారని వాపోయారు. ఇకపై అలాంటి సంఘటనలు చోటు చేసుకోవద్దనే సంబంధిత అధికారులు రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు కట్టి మూసివేశారని అన్నారు. అండర్‌పాస్ నిర్మాణం కోసం తనవంతు కృషి చేస్తూనే ఉన్నానని, అనుమానం ఉంటే సమష్టిగా వెళ్లి పోలీస్ ఉన్నతాధికారులను, హైవే అథారిటీ అధికారులను కలుద్దామని సమాధానపరిచారు. ఆర్‌యూబీ కోసం సమష్టిగా పోరాడదామని తీర్మానం చేయడంతో వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

వందశాతం ఓడీఎఫ్‌కు కృషి చేద్దాం..

గ్రామ పంచాయతీ పరిధిలో బూరెడ్డిపల్లి, నక్కలబండ తండాల్లో నిర్మాణ దశలో పెండింగ్‌లో ఉన్న ఆరు మరుగుదొడ్లను వీలైనంత త్వరగా పూర్తిచేసి వందశాతం బహిరంగా మల, మూత్ర విసర్జన గ్రామంగా ప్రకటిద్దామని బూరెడ్డిపల్లి గ్రామస్థులు తీర్మానించారు. జడ్చర్ల మండలంలోని బూరెడ్డిపల్లిలో మంగళవారం సర్పంచ్ సత్తయ్య, గ్రామ కార్యదర్శి రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పాలకవర్గం, ప్రజలు కూర్చొని పలు అంశాలపై చర్చించారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్మించుకోని వారి నల్లా కనెక్షన్ లు తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ హీరామన్ , సభ్యులు పాల్గొన్నారు.

[redacted] వార్తలు

డెంగ్యూతో బాలుడి మృతి


ముస్తఫా మృతదేహం

నవాబ్‌పేట, జనవరి 2: డెంగ్యూ వ్యాధి లక్షణాలతో బాలుడు మృతి చెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలంలోని కాకర్లపాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇబ్రహీం కొడుకు ముస్తఫా (7) వారం రోజులుగా జ్వరం రావడంతో అక్కడక్కడ చూయించిన నయం కాలేదు. గత రెండు రోజులుగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించగా డెంగ్యూ పాజిటివ్‌గా రిపోర్టులో తేలిందని డాక్టర్లు తెలిపారు. బాలుడిని హైదరాబాద్ తీసుకెళ్తుండగా మృతిచెందినట్లు తండ్రి ఇబ్రహీం తెలిపాడు. ముస్తఫా మృతి వార్త తెలుసుకున్న ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నిర్మలహలు, రవీందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మధవులు తదితరులు విచారం వ్యక్తం చేశారు.

'ప్రతినిత్యం భగవంతుడిని ప్రార్థించాలి'

మక్తల్‌టౌన్, జనవరి 2: ప్రతినిత్యం భగవంతుడిని ప్రార్థిస్తేనే జన్మ సార్థకమౌతుందని నీలగిరి సాలిమఠ పీఠాధిపతి సూగురయ్య స్వామి, హిమాలయ క్షేత్రం మహత్మ మంగళ్‌నాథ్ గురూజీలు అన్నారు. మంగళవారం స్థానికంగా నల్లజానమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి మహా అభిషేకం నిర్వహించారు. అనంతరం మట్ట మారయ్య మహాస్వామి 150వ జయంతిని పురస్కరించుకొని భక్తుల నుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతినిత్యం భగవంతుడిని ప్రార్థించినప్పుడే జన్మ సార్థక మౌతుందని దీంతో ప్రతినిత్యం రామాయణం, భగవద్గీత, సుందరకాండ పారాయణం చేయడం వలన ఆధ్యాత్మికత, దైవ, దేశభక్తి, పిల్లల చురుకు దనంతో ఉండి చదువుల్లో రాణిస్తారన్నారు. అనంతరం మహాపూజ, పుష్పార్చన, మంగళ హారతి, తదితర కార్యక్రమాలను నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాకిటి శ్రీహరి, సర్పంచ్ భాగ్య చంద్రకాంత్ గౌడ్, వీహెచ్ పీ నాయకులు భీంరెడ్డి, సత్యనారాయణగౌడ్, లక్ష్మీనారాయణ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీఠాధిపతి

నిధులు వినియోగించుకోవాలి

జడ్చర్ల అర్బన్, జనవరి2: రాష్ట్రీయ మాధ్యమిక సర్వశిక్ష అభియాన్ నిధులను వినియోగించుకుని లక్ష్యాలను పూర్తిచేయాలని ఎంఈవో మంజులాదేవి పేర్కొన్నారు. ఈమె ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని స్థానిక ఎంఆర్‌సీలో మంగళవారం నిర్వహించారు.

దేశంలో మతరాజ్యం నడుస్తోంది

- మహబూబ్‌నగర్‌లో జనవరి 13, 14తేదీల్లో విరసం రాష్ట్ర మహాసభలు
- ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్, నాయకులు

పాలమూరు, జనవరి2: దేశంలో మతం రాజ్యం ఏలుతోందని ప్రొఫెసర్, విప్లవ రచయిత సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, పాలమూరు అధ్యయన వేదిక వ్యవస్థాపకుడు జి.హరగోపాల్ అన్నారు. ఈ నెల 13, 14వ తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నల్లమల అమరుల ప్రాంగణం (క్రౌన్ ఫంక్షన్ హాలు)లో విరసం ఉమ్మడి రాష్ట్ర (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి)26వ మహాసభలను నిర్వహించేందుకు ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. తన వెనుక ఉన్న శక్తులు సంఘ్ పరివార్, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అధికారంలో నామమాత్రంగా ఉన్న మోదీ దానిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని తెలిపారు. దాని పర్యావసానంగా భారతదేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజం వేగంగా విస్తరిస్తోందని అన్నారు. నాలుగుగోడల మధ్య, ప్రజల వ్యక్తిగతానికి పరిమితం అవ్వాల్సిన మతం పాలకవర్గం రాజకీయార్థిక పునాది మీద పాసిజంగా మారుతోందన్నారు. బ్రాహ్మణీయ సాంఘిక సాంస్కృతిక భావజాల ఆధిపత్య శక్తిగా, దళారి, సామ్రాజ్యవాద రాజకీయార్థిక దోపిడి శక్తిగా.. ఆ రెండు కలిసిన ఫాసిజం మన దేశంలో ముందుకు వస్తోందన్నారు. "ఈ మధ్య గోవాలో మతశక్తుల మహాసభలు జరిగాయి. అందులో రాజ్యాంగాన్ని తిరస్కరించటం, ప్రజాస్వామ్యం ఈ దేశానికి పనికి రానిదని, కేవలం హిందూత్వమే తమ ధ్యేయంగా పనిచేయాలని తీర్మానించారు. ప్రపంచబ్యాంకు, మతోన్మాదులకు భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉండరాదంటున్నాయి. దేశంలో మనుధర్మశాస్త్రాన్ని అమలుచేయటానికి మోదీ ప్రభుత్వం పూనుకుంది" అని అన్నారు. బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి రాజకీయార్థిక మూలాలు ఉండడతో... పీడిత కులాల ప్రతిఘటనా పోరాటాలు, ప్రజాస్వామిక, హేతువాద ఉద్యమాలతో పాటు బలమైన వర్గపోరాటాలతోనే దానిని నివారించగలమన్నారు. విరసం రాష్ట్ర మహాసభల్లో ఆ విషయాలను చర్చిస్తామని తెలిపారు. దేశంలో మానవ చైతన్యాన్ని ఉన్నతీకరించాల్సిన అవసరం ఉందని విరసం రాష్ట్ర కమిటీ సభ్యులు పాణి అన్నారు. భారతదేశంలో హిందువులు మాత్రమే ఉండాలని.. 1925లో భారతదేశంలో ఆర్ఎస్ఎస్ ఏర్పడినప్పుడే హెడ్గేవార్ చెప్పిన విషయాలను గుర్తుచేశారు. దేశంలో అసమానతల్లేని సమాజం నిర్మాణం కావాలని ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు రాజేంద్రబాబు అన్నారు. 33ఏళ్లక్రితం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాలలో విరసం రాష్ట్ర మహాసభలను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సమాజంలో అన్ని చోట్ల పాసిజం అమలవుతోందని టీమాస్ చైర్మన్ జలజం సత్యనారాయణ అన్నారు. విరసం రాష్ట్ర మహాసభలకు సంపూర్ణ మద్దతు ప్రకటించి భాగస్వామ్యం అవుతామని టీజేఏసీ చైర్మన్ జి.రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాస్వామిక ఆలోచనలు మరింత విస్తరించటానికి విరసం చేస్తున్న కృషికి అందరిదని బావిద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో యం.రాఘవా చారి, ఉదయమిత్ర, ఇక్బాల్, కెసుభాష్, కెవా మన్ కుమార్, కెబాలకిషన్, జక్కాగోపాల్, హైమావతి, బి.సతీష్, రాంమ్మోహన్, ఎస్.యం ఖలీల్, రాంచందర్, టీవీవీ యాదగిరిలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మంచి పేరు తెచ్చుకోవాలి

జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్



కేక్‌కట్ చేస్తున్న జడ్పీ చైర్మన్

మహబూబ్‌నగర్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వోద్యోగులు అమలు చేసి మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని జడ్పీ చైర్మన్ బండారిభాస్కర్ సూచించారు. నూతన సంవత్సరం వేడుకలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేసి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపంచాయతీరాజ్ మినిస్ట్రియల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఉట్నూర్ జడ్పీటీసీ సూర్య ప్రకాష్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జడ్పీటీసీ శ్రీదేవి పలువురు ప్రజా ప్రతినిదులు, జిల్లాపరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లలో ఒకేరోజు రెండు కాన్పులు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం) జనవరి2: పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమైన రెండు ఘటనలు మహబూబ్‌నగర్ మండల పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నాయి. కాన్పు కోసం పీహెచ్‌సీకి వెళ్లిన ఇద్దరు గర్భిణుల హైరిస్క్ పేరుతో జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. కాని మార్గమధ్యలో అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం అయ్యారు. పురుడు పోసింది అంబులెన్సు సిబ్బంది. వివరాల్లోకి వెళితే... మహబూబ్‌నగర్ మండలం జైనల్లీపూర్ గ్రామానికి చెందిన స్వప్న పురిటి నొప్పులు రావడంతో తెల్లవారుజామున 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. ఆమెను వెంటనే జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే తీవ్రంగా నొప్పులు రావడంతో 108 సిబ్బంది కాన్పు చేశారు. ఆమె ఆడశిశువుకు జన్మనిచ్చింది. హన్వాడ మండల కేంద్రానికి చెందిన మల్లమ్మ పురిటి నొప్పులతో సోమవారం అర్ధరాత్రి అక్కడే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లింది. కాని అక్కడ వైద్యులు లేకపోవడం, హైరిస్క్ ఉందని వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేయడంతో వారు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న అంబులెన్స్ ఆమెను జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చే క్రమంలో మార్గమధ్యలో తీవ్రంగా నొప్పులు వచ్చాయి. దీంతో 108 సిబ్బంది ఆమెకు కాన్పు చేశారు. ఆమె కూడా పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. కాన్పు చేసిన వారిలో ఈఎంటీ వెంకటేష్, పైలట్ అశోక్‌లు ఉన్నారు.



ప్రసవించిన శిశువుతో మహిళ, సిబ్బంది

విద్యాభివృద్ధికి అందరూ కృషి చేయాలి

మంత్రి జూపల్లి కృష్ణారావు



పొలంలో కూలీలతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

పాన్‌గల్, జనవరి 2: తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పాన్‌గల్ మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఆయన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమాజం మెరుగుపడుతుందన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన అందుతుందన్నారు. చింతకుంట గ్రామంలో విద్యార్థులకు ఏడాదికి రూ. లక్ష చెల్లిస్తానని హామీ ఇచ్చారు. రైతులకు 24 గంటలకు కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. 70 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం మూడేళ్లలోనే చేసిందన్నారు. గోప్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి అందరు కార్యకర్తలు హాజరు కాలేదు. దీంతో మంత్రి వారిని పెబ్బేరు గెస్ట్‌హౌస్‌కు రావాలని సూచించి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యు డు రవి కుమార్, గోవర్దన్‌సాగర్ తిరుపతయ్యసాగర్, సర్పంచ్‌లు కృష్ణయాదవ్, జయరాములుసాగర్, ఎంపీటీసీలు కిరణ్‌కుమార్‌గౌడ్, రాంచందర్ యాదవ్, వీరసాగర్, విష్ణు, రవీందర్‌రెడ్డి, అశోక్ గౌడ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

టూరిజం పనుల పరిశీలన..

సింగోటం(కొల్లాపూర్ రూరల్) (జనవరి 02): సింగోటం జాతర సమీపిస్తుండటం మూలంగా టూరిజం పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని సింగోటం గ్రామంలో జరుగుతున్న టూరిజం పనులను పరిశీలించారు. ఓపెన్ థియేటర్‌తో పాటు, కాటేజ నిర్మాణాలను, సీసీ రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. అలాగే శ్రీవారి సముద్రంపై నిర్మాణం చేపట్టిన పనులను కూడా ఆయన పర్యవేక్షించారు. జాతర సమయం చాల దగ్గరలో ఉండటంతో మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా చూడాలని ఆయన తెలిపారు. మంత్రి జూపల్లి వెంట మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ ఎండి ఎక్బాల్, టీఆర్ఎస్ నాయకులు రాజేష్, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

ప్రతిభ కనబరిచిన కేరళ విద్యార్థులు

మక్తల్‌టౌన్, జనవరి 2: తెలంగాణ ఎడ్యూకేషన్ డెవలప్ మెంట్ సొసైటీ నిర్వహిం చిన స్టేట్ లెవల్ ఆర్ట్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో మక్తల్‌లోని కేరళ పాఠశాల విద్యార్థులు ఆటల పోటీల్లో ప్రతిభను చాటారు. డిసెంబరు 30న షాద్‌నగర్‌లో జరిగిన పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగంలో వందమీటర్ల పరుగుపందెంలో ధనూశ్రీ, శివశంకర్లు ప్రథమ బహుమ తిని, జూనియర్స్ విభాగం షాట్‌పుట్‌లో గాయత్రి, ఆంజనేయులు ద్వితీయ బహు మతులు సాధించారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతులమీదుగా విజేతలు బహుమతులు అందుకున్నారు. ప్రతి భకబరచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాబిన్ తదితరులు మంగళవారం అభినందించారు.

ప్రజాభిప్రాయం తీసుకోవాలి

- లేకుంటే పనులను అడ్డుకుంటాం
- నిర్వాసితుల హెచ్చరిక

వెల్దండ , జనవరి 2: తమ అభిప్రాయం తీసుకోకుండానే డిండి ఎత్తిపోతల రిజర్వాయర్ ఏర్పాటుకు భూములు తీసుకోవాలనుకుంటే పనులను అడ్డుకుంటామని మండల పరిధిలోని గోకారం, ఎర్రవల్లి, ఎర్రవల్లితండాలకు చెందిన భూ నిర్వాసితులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. బలవంతంగా భూములు తీసుకుంటే ఎంతకైనా తెగిస్తామని రైతులు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే రిజర్వాయర్ పనులపై పునరాలోచించాలని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేశారు. రైతులకు సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి విజయ్‌కుమార్‌రెడ్డి, మండలకాంగ్రెస్ అధ్యక్షుడు మోతీలాల్, కాంగ్రెస్ చారకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



నిరసన తెలుపుతున్న భూనిర్వాసితులు

ప్రజాభిప్రాయం ప్రకారమే తీసుకోవాలి ..

చారకొండ, జనవరి 02: రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రజాభిప్రాయం మేరకే భూ సేకరణ జరపాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోకారంలో సీపీటీ యా మండల అధ్యక్షుడు బాలస్వామి అధ్యక్షతన జరిగిన భూనిర్వాసితుల అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా నర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ రిజర్వాయర్ వల్ల రైతులు అధికభూమిని కోల్పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోజీరెడ్యా నాయక్, ఉపసర్పంచ్ భాస్క రాచారి, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మనాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, మల్లేష్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బాల్‌రెడ్డి ఉన్నారు.

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET 11.15,8.00,10.40	T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
PVR 10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30	ASIAN 10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
PVR బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN LAXMIKALA CINEPRIDE 11.30,2.45,6.30,9.45	MULTIPLEX BVK LAMAKAN 11.00,1.45,7.45,10.00
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30	ASIAN - 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHANKWAR చింతల్ ఎ/సి - 6.30PM
PVR 10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis 10.30,1.20,3.40,7.15	ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
INOX ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30	ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
INOX కాచిగూడ - 1.15,7.20	MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00	ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణభస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30	Cinemas AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
ASIAN కూకట్‌పల్లి - 10.40,1.30,7.30	Cinemas SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
ASIAN 10.30,4.40,7.30,10.30	Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30	Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM	Cinépolis 10.30,1.20,7.30,10.45
ASIAN SHAH SHANKWAR చింతల్ - 11.30,6.30	TIVOLI - 11.00,4.45,7.40,10.20
PVR 11.00,4.30,11.00	Cine Planet 10.35,1.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 11.00,7.25	MIRAJ దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
PVR 11.30,5.15,11.00	T 11.15,2.15,9.15
PVR 1000,1.15,4.30,7.45,11.00	Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45	MULTIPLEX BVK LAMAKAN ఎల్.బి.నగర్ 11.00,4.30
	ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
	GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
INOX 11.00,2.30,6.00,9.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX 10.00,3.10,10.10,	ఎస్2 సినిమాస్ - వరంగల్


నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES RELEASE

ఎమ్మెల్సీకి శుభాకంక్షలు

కోస్గి రూరల్, జనవరి 2: ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి హైదారాబాద్‌లో మంగళ వారం స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు



లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
రామ్ 70 ఎంఎం ఎ/సి - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ 70 ఎ/సి - ఆదిలాబాద్
రంగ 70 ఎ/సి - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ 70 - గద్వాల్
భువనేశ్వరి 70 - ఐజ
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మరియు మీ అభిమాన థియేటర్లలో
వెంకటేశ్వర - తొర్రూర్
అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ 70 - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్
SARTHAK MOVIES



సినీప్లానెట్ - కొంపల్లి
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
బాలాజి 70 - మహబూబ్‌నగర్
దుర్గ కెంం 70 ఎ/సి - జగిత్యాల
మాధవ్ 70 ఎ/సి - ఐజ
రాఘవేంద్ర 70 ఎ/సి - జడ్చర్ల
లక్ష్మీకళ - మూసాపేట్
ఎంక్యూబ్ - అత్తాపూర్
మహేశ్వరి - నారాయణపేట
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
రంగ 70 ఎ/సి - వనపర్తి
మరియు మీ అభిమాన థియేటర్లలో
RAJENDAR FILMS - 9848162553

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00,10.40PM
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40AM
- కాప్రా 10.40AM - కొంపల్లి 10.45AM
వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ
SSV గణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్
SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఈ నెల 5న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
పరమేశ్వర్ 70 ఎ/సి - షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
వెంకటేశ్వర 70 ఎ/సి - మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
శ్రీకృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎ/సి - తాండూర్
SRI VENKATESHWARA FILMS RELEASE

ప్రారంభానికి నోచుకోని కోల్డ్ స్టోరేజ్ గోదాం



కృష్ణలో ప్రారంభానికి నోచుకోని కోల్డ్ స్టోరేజ్ గోదాం

కృష్ణ, జనవరి 2 : మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణ మండల కేంద్రంలో కోల్డ్ స్టోరేజ్ గోదాం నిర్మించినా అధికారులు, ప్రజాప్రతినిధులు దాని ప్రారంభం గురించి పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. గోదాం వినియోగంలోకి తేకపోవడంపై మండల రైతులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయించింది. ఇందులో భాగంగానే కృష్ణ, మాగనూర్ సరిహద్దు ప్రాంత రైతుల సౌకర్యార్థం ధాన్యం నిల్వ చేసేందుకు కృష్ణ సబ్ మార్కెట్ యార్డు ఆవరణలో నాబార్డ్ నిధులు రూ.3 కోట్లతో 5వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ గోదాంను ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌ రెడ్డి సహకారంతో నిర్మించారు. అయితే గోదాం నిర్మాణ పనులు పూర్తి చేసుకొని ఏడాది కావస్తున్నా ఇంత వరకు దాన్ని ప్రారంభించడంలో ఆలస్యం చేస్తున్నారు. దాంతో రైతులు తాము పండించిన వరి ధాన్యం దాచుకోవడానికి గోదాం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వరి మద్దతు ధర లేకపోయినా ధాన్యం విక్రయిస్తూ రైతులు నష్టపోతున్నారు. మక్తల్ మార్కెట్ యార్డు పరిధిలోని కృష్ణలో 15ఎకరాలను రైతుల వద్ద కొనుగోలు చేసి సబ్ మార్కెట్ యార్డును నిర్మించి దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి చేతుల మీదుగా 1994లో ప్రారంభించారు. అయితే పురాతన సబ్ మార్కెట్ యార్డుతో పాటు కొత్తగా నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ గోదాం ప్రారంభానికి నోచుకోక వృథాగా పడి ఉన్నాయి. దీంతో కొంత మంది గ్రామంలోని మందుబాబులకు యార్డు ఆవరణ అనువుగా మారింది. రైతుల కోసం నిర్మించిన ఈ మార్కెట్ యార్డు వారికి ఉపయోగం లేకుండా మారడంతో ప్రభుత్వం నిర్మాణం కోసం వెచ్చించిన నిధులకు ఎలాంటి ప్రతిఫలం లేకుండా పోతోంది. ప్రభుత్వాలు నిర్మాణాలపై వహించే శ్రద్ధను ప్రారంభంపై సారిస్తే రైతులకు కోల్డ్ స్టోరేజ్ గోదాం అందుబాటులోకి వచ్చి రైతులు లబ్ధి పొందే అవకాశముందని పలువురు ఆశిస్తున్నారు.

ధాన్యం దాచుకోవడానికి స్థలం లేదు..



తాము పండించిన ధాన్యంకు మద్దతు ధర లేకుంటే దాచుకోవడానికి స్థలం లేదు. దాంతో మద్దతు ధర వచ్చేంతవరకు ధాన్యం బస్తాలు పొలం గట్లపై దాచుకొని కాపు కాయల్సి వస్తుంది. కోల్డ్ స్టోరేజ్ గోదాంను ప్రారంభిస్తే ధాన్యం మద్దతు ధర వచ్చేంత వరకు ఇక్కడ దాచుకునేందుకు అనువుగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ విషయమై పునర్ ఆలోచించి గోదాం ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి.

● మహాదేవ్, రైతు, కుసుమూర్తి గ్రామం, కృష్ణ మండలం

నిర్మించి ప్రారంభించకుండానే వదిలేశారు..



రైతుల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం పాటు పడుతుందని చెబుతూ టీఆర్‌ఎస్ నాయకులు చెప్తున్నా కృష్ణలో కోల్డ్ స్టోరేజ్ గోదాంను నిర్మించి నేటికీ ప్రారంభించలేదు. దీంతో పరిసర గ్రామ రైతులు తమ ధాన్యం దాచుకునేందుకు అవకాశం లేకుండాపోతోంది. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కోల్డ్ స్టోరేజ్ గోదాంను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలి.

● విజయ్‌కుమార్, రైతు, కృష్ణ గ్రామం



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 1130,2.30,6.30,9.30
లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,2.30,6.30,9.30
సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.30,2.30,6.30,9.30

PRASADS - 11.00,5.00,11.00
PVR 11.00,7.45
PVR ఎ/సి - 1.00PM
PVR 1.30,7.20
PVR 11.20,4.20,10.40
INOX - 11.15,7.50
INOX - 1.15,4.05
Cinemas Ameerpet - 11.15,4.50
Cinemas Shameerpet ఎ/సి - 4.30PM
Cinépolis - 1.20,7.35
Cinépolis - 1.20,7.35
Cinépolis - 4.40,10.50
TIVOLI - 10,45,4.30
Cine Planet - 10.40,1.35,7.30
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,8.00
T - 1115,6.15,9.15
ASIAN - 10.35,1.35,7.35,10.35
ASIAN MULTIPLEX - 4.20,10.30
ASIAN - 10.40,1.30,10.35
ASIAN RADHIKA - 10.30,7.25PM
ASIAN ఎ/సి - 6.15PM
Cinetown 11.00,2.30,6.00
MULTIPLEX 10.50,4.30
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - 2.30PM
ASIAN 10.20,1.25,7.20
GEETHA ASIAN 10.40,4.30

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15 PM
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 35 - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
అంజలి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
అంబ - మెహదీపట్నం 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 6.00 PM
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్ పల్లి 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మెట్రో - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

లక్ష్మణ్ ఎ/సి - వరంగల్
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
వెంకటసాయి - కరీంనగర్
బాలాజీ - మహబూబ్‌నగర్
గోపాలకృష్ణ - భద్రాచలం
లలిత ఎ/సి - ఇల్లందు
సత్యభాస్కర్ - మణుగూరు
బాలాజీ ఎ/సి - దమ్మపేట
అశోక ఎ/సి - కల్వకుర్తి
లక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
సత్యసాయి - కొల్లాపూర్
భవాని ఎ/సి - పరిగి
కృష్ణ కళామందిర్ - జనగాం
రాంరాజ్ కళామందిర్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
అన్నపూర్ణ ఎ/సి - చేల్పూర్
కాకతీయ - పరకాల
మణికంఠ - చేవెళ్ళ
శ్రీనివాస - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
అమర్ - గంగావతి

ASIAN ENTERPRISES RELEASE

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR మాదాపూర్
PVR బంజారాహిల్స్
PVR పంజాగుట్ట
PVR కూకట్‌పల్లి
INOX బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
Cinemas ఎ/సి - అమీర్‌పేట్
Cinemas ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis మల్కాజ్‌గిరి
Cinépolis - అత్తాపూర్
TIVOLI సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
MIRAJ దిల్‌సుఖ్‌నగర్
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN ఎ/సి - ఉప్పల్
మూసాపేట్
ASIAN - కూకట్‌పల్లి
ASIAN - అత్తాపూర్
ASIAN RADHIKA ఎ/సి - కాప్రా
ASIAN దిల్‌సుఖ్‌నగర్
Cinetown మియాపూర్
MULTIPLEX ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్
ASIAN హన్మకొండ
GEETHA ASIAN నిజామాబాద్
SVC ఎ/సి - కరీంనగర్
- వరంగల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
VKA FILMS



తెలుగు వెర్షన్
దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System
సాయికృష్ణ - కరీంనగర్
సినీ మ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - జహీరాబాద్
శాంతి 70 - పాల్వంచ
పూర్ణ - కొత్తగూడెం
భవాని - కొత్తకోట
గోపాలకృష్ణ 70 ఎంఎం ఎ/సి - భద్రాచలం
రంగ 70 - వనపర్తి
హిందీ వెర్షన్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
మెట్రో - బహదూర్‌పుర
యాకుత్ మహల్ - యాకుత్ పుర
E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTERTAINMENTS RELEASE

ఈ-పాస్‌తో ఎరువుల సరఫరా

- ఎలాంటి ఇబ్బందులు కలిగినా మిషన్ల రీప్లేస్‌మెంట్
- ప్రిన్సిపాల్ కార్యదర్శి పార్థసారథి

మహబూబ్‌నగర్, కలెక్టరేట్, జనవరి 2: ఈ-పాస్ మిషన్ల ద్వారానే రైతులకు ఎరువుల సరఫరా జరగాలని వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి పార్థసారథి ఆదేశించారు. మంగళవారం ఆయన అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ-పాస్ మిషన్ల పనితనం, కేంద్రీయ వ్యవసాయం, మట్టి నమూనాలు, జాతీయ ఆహారభద్రత, ప్రధాన మంత్రి కృషి సంచా యోజన, ఆర్‌ఏడీ తదితర వాటిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కార్యదర్శి మాట్లాడుతూ రైతులకు సరఫరా చేయనున్న రసాయనిక ఎరువులన్నీ ఈ-పాస్ మిషన్ల ద్వారానే అందించాలని సూచించారు. ఈ-పాస్ మిషన్లు మొరాయించినా, ఇబ్బందులు కలిగించినా రీప్లేస్‌మెంట్ పొందవచ్చని తెలిపారు. ఇదే కారణం చూపిస్తూ డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించొద్దని హెచ్చరించారు. వీసీలో వ్యవసాయ అధికారిణి సుచరిత, ఏడీఓ పార్వతిదేవి, శర్మ, ఏఓ రాంపాల్, కొమరయ్య, కంప్యూటర్ ఆపరేటర్ రేవతి పాల్గొన్నారు.

మెడికల్ కౌన్సిల్ బిల్లును ఉపసంహరించుకోవాలి

- ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్
- డాక్టర్ల బ్లాక్ డే విజయవంతం



మాట్లాడుతున్న డాక్టర్ రాంమోహన్

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంమోహన్ డిమాండ్ చేశారు. బిల్లుకు నిరసనగా ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్లు ఓపీ బంద్ చేసి బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ పూర్తిగా పారదర్శకంగా డాక్టర్లతో ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవడం జరుగుతుందని, కాని ఐఎంఏను తీసేసి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేయడం తగదన్నారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ఎన్‌ఎంసీలో అన్ని రంగాల నుంచి నామినేటెడ్ వ్యక్తులను నియమించి మెడికల్ వ్యవస్థపై అజమాయిషీ చేసేందుకు కేంద్రం పూనుకోవడం దారుణమన్నారు. ఈ విధానంతో వైద్య ప్రమాణాలు పూర్తిగా పడిపోయి, ప్రజల ఆరోగ్యాలకు నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా అయుర్వేదిక్, యునానీ, ఆర్‌ఎంపీ డాక్టర్లకు ఒక ఏడాది పాటు బ్రిడ్జి కోర్సు నిర్వహించి అల్లోపతి డాక్టర్లుగా చెలామణిలోకి తెచ్చేందుకు కూడా నిర్ణయం తీసుకోవడం వలన ప్రజల ప్రాణాలకు లెక్కలేకుండాపోయే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా విదేశాలలో వైద్య విద్య చదివిన వారికి మన దేశంలో ప్రాక్టీసు చేసుకునేందుకు నిర్వహించే నేషనల్ ఎక్జిట్ ఎగ్జామ్‌ను మన దేశంలో చదివిన వారికి కూడా నిర్వహించాలనే నిర్ణయం సరైంది కాదని అన్నారు. ప్రస్తుతం ఉన్న మెడికల్ కౌన్సిల్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, వైద్యరంగానికి 5శాతం బడ్జెట్ కేటాయించాలని, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, అప్పుడే వైద్య వ్యవస్థ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్‌ఎంసీ బిల్లులో సవరణలు చేయాలని, దాన్ని పూర్తిగా ఉపంసహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

రేపు సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్‌పై శిక్షణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 2: జిల్లాలోని ప్రభుత్వ, లోకల్‌బాడీ, కేజీబీవీ, మాడల్ స్కూల్స్, వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న పాఠశాలల భౌతిక రసాయన, సాంఘీకశాస్త్ర స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు 4, 5 తేదీల్లో శిక్షణ ఉంటుందని డీఈఓ సోమిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 4న అడ్డాకుల, బాలానగర్, భూత్పూర్, సీసీకుంట, దేవరకద్ర, హన్వాడ, గండీడ్, మహబూబ్‌నగర్ రూరల్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు బీఈడీ కళాశాల మీటింగ్‌హాల్‌లో ఈ శిక్షణ ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు జడ్చర్ల, కోయిలకొండ, మహబూబ్‌నగర్ అర్బన్, మిడ్జిల్, ముసాపేట, నవాబ్‌పేట, రాజాపూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని తెలిపారు. 5న ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు దామరగిద్ద, ధన్వాడ, కోస్గి, కృష్ణ, మద్దూర్, మాగనూర్, మక్తల్, మరికల్, నారాయణపేట, నర్వ, ఊట్కూర్ మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సైంటిఫిక్ మూవింగ్ గ్లోబ్‌పై డాక్టర్ సంయుక్త వివరణ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులందరు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.









జడ్చర్ల

'గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం'


ఆర్వోఆర్ అందిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

నవాబ్‌పేట, జనవరి 2: భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంతో రైతులకు ఎంతో మేలు చేకూరిందని ఎంపీపీ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని కాకర్లాల్‌లో నిర్వహించిన భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఉమాపతిరెడ్డి, సర్పంచ్ అబ్దుల్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నేడు స్వచ్ఛభారత్ పై అవగాహన

నవాబ్‌పేట, జనవరి 2: ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు కాకర్లాల్, లింగంపల్లి, హాజిలాపూర్, కొండాపూర్ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై అవగాహన కల్పించనున్నట్లు ఎంపీపీ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు మంత్రి పర్యటన

జడ్చర్ల, జనవరి 2: జడ్చర్ల నియోజకవర్గంలోని జడ్చర్ల, రాజాపూర్ మండలాల్లో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పర్యటించనున్నారు. రాజాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం, బాదేపల్లి మార్కెట్‌లో ఈనామ్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించనున్నారు.

బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి...

మిడ్జిల్, జనవరి 2: మండలంలోని వెలుగొమ్ములలో జరుగుతున్న లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం స్వామివారి శకటోత్సవ కార్యక్రమానికి మంత్రి లక్ష్మారెడ్డి హాజరుకానున్నారని ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌గౌడ్ మంగళవారం తెలిపారు.

పట్టుబడిన వ్యానుకు రేపు వేలం

జడ్చర్ల, జనవరి 2: అక్రమంగా నల్ల బెల్లం, నాటుసారాను తరలిస్తూ పట్టుబడిన వ్యానుకు గురువారం జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఖాలీద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు వేలం నిర్వహించనున్నామని, ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

సీతారామాంజనేయ దేవస్థానం కమిటీ ఎన్నిక

జడ్చర్ల, జనవరి 2: జడ్చర్ల హౌజింగ్ బోర్డులోని సీతారామాంజనేయ దేవస్థానం కార్యనిర్వాహక కమిటీని మంగళవారం పదవీవిరమణ పొందిన ఎంఆర్ఓ పాండురంగం ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షునిగా కె.జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా సాంగ్‌దేవ్, కోశాధికారిగా హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా స్వామిగౌడ్, పుష్పవేణి, మల్లేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా భాస్కరాచారి, సంయుక్త కార్యదర్శిగా వెంకటేష్, సాంస్కృతిక కార్యదర్శిగా నరసింహులు, మహిళా కార్యదర్శిగా డి.రజితతో పాటు, 18 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ 2018-19 సంవత్సరం వరకు ఉంటుందని ఎన్నికల అధికారి వెల్లడించారు.

అనిరుధ్‌రెడ్డి యువసేనలో తిరుమలాపూర్ యువకుల చేరిక

రాజాపూర్, జనవరి 2: మండలంలోని రంగారెడ్డిగూడలో మంగళవారం తిరుమలాపూర్ గ్రామం నర్సంపల్లిగడ్డ తండాకు చెందిన యువకులు 30మంది మంగళవారం అనిరుధ్‌రెడ్డి సమక్షంలో అనిరుధ్ యువసేనలో చేరారు. నర్సింహ్మానాయక్, ఆర్యనాయక్, భాసునాయక్, సంతోష్ నాయక్, భాస్కర్, తిరుపతి, రెడ్యా, మోహన్ , తదితరులు చేరినవారిలో ఉన్నారు. గ్రామాల్లో సహాయ సహకారాలు చేయడానికి ముందుంటానని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు.

దళితవాడలో నీటి సమస్యను తీర్చాలి

» టీ మాస్ ఫోరం చైర్మన్ బాలకృష్ణ
» ప్రజా సమస్యలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేపట్టిన సభ్యులు


పాతబజార్‌లోని ఓ ఇంటి వద్ద సమస్యలు తెలుసుకుంటున్న టీమాస్ నాయకులు

జడ్చర్ల అర్బన్, జనవరి 2: పాతబజార్ దళితవాడలో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చాలని టీ మాస్ ఫోరం జడ్చర్ల మండల చైర్మన్ ఎంబీ.బాలకృష్ణ, సభ్యులు పోలె జగన్ , సత్తయ్యలు డిమాండ్ చేశారు. టీమాస్ ఉద్యమబాట ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా మంగళవారం బాదేపల్లి నగర పంచాయతీ పరిధిలోని హరిజన్ వాడలో వారు పర్యటించారు. ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. హరిజన్ వాడలో 15 రోజులకోసారి మంచినీళ్ల వస్తున్నాయని, అధికారులకు విన్నవించినా స్పందించటం లేదని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాలనీలో డ్రైనేజీల నిర్మాణం పూర్తిచేయాలని, ఉపాధిహామీ కూలీల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, శిథిలమైన ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థానంలో కొత్తది నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో టీమాస్ మండల నాయకులు దస్తగిరి, యాదయ్య, శంకర్, కురుమూర్తి, బాల్‌చెన్నయ్య, శివ, గణేష్, ఎల్లమ్మ, మణెమ్మ, బాలమ్మ, యాదమ్మ, లావణ్య, దోనూర్ లక్ష్మమ్మ, రాంచంద్రయ్య, వినోద్, బుచ్చిలింగం, రాజు, రవికిశోర్, అమరేశ్వర్, ప్రశాంత్ తదితరులున్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారం కోసం టీమాస్ ఫోరం పనిచేస్తుంది'

బాలానగర్, జనవరి 2: గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం టీమాస్ ఫోరమ్ పనిచేస్తుందని టీమాస్ జిల్లా కమిటీ సభ్యుడు దీప్లానాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని పెద్దరేవల్లి, చిన్నరేవల్లి, తిరుమలగిరి గ్రామాల్లో సామాజిక సర్వే కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా పేద ప్రజలతో మాట్లాడి వారెదుర్కొంటున్న సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకున్నారు. టీమాస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని దీప్లానాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు బాలస్వామి, తిరుమలయ్య, చంద్రమౌళి, శంకరయ్య, మల్లేష్, సత్యనారాయణ, నర్సింహ, నరేష్ తదితరులున్నారు.



జడ్చర్ల

వెంకటరమణ :	హలో
దేవి :	ఒక్క క్షణం
రామవేంద్ర :	2 కంట్రీస్
శ్రీనివాస :	ఎంసీఏ

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మిడ్జిల్, జనవరి 2: లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండలంలోని వెలుగొమ్ములలో మంగళవారం వైస్ ఎంపీపీ సుదర్శన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, నర్సింహ్మారెడ్డి, అయ్యప్పరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిషన్‌ప్రభుగీత ప్రచారసమితి ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి.నాగేశ్వర్‌గౌడ్, సర్పంచ్ రేఖాబాయివిజయాజీ, గీత ప్రచారసమితి సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

జడ్చర్ల, జనవరి 2: బాదేపల్లి నగర పంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీలోని సకలదేవతల దేవాలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త పాలాదిలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాదంవెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, శ్రీనుతో పాటు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

పీహెచ్ సీలో రికార్డుల పరిశీలన

మిడ్జిల్, జనవరి 2: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఉదయం జిల్లా లెప్రసీ అధికారి శ్రీనివాసులు, డీపీఎంవో ప్రేమ్‌సాగర్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. లెప్రసీ రికార్డులను పరిశీలించి, వైద్యులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం పీహెచ్ సీ వైద్యుడు మహేష్‌రెడ్డి మృతికి సంతాపంగా సిబ్బంది మౌనం పాటించారు. కార్యక్రమంలో వైద్యుడు కృష్ణకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, సిబ్బంది జంగయ్య, దేవయ్య, అలివేల, సుహాసిని, గీత, సరస్వతి, పారిజాత ఉన్నారు.

'డీఈవోపై చర్యలు తీసుకోవాలి'

మిడ్జిల్, జనవరి 2: జిల్లాలోని మాదిగ ఉద్యోగులపై కక్ష సాధింపులకు పాల్పడుతున్న డీఈవోపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ తాలుకా నాయకుడు బీంరాజ్‌మాదిగ డిమాండ్ చేశారు. కొందరు మాదిగ ఉపాధ్యాయులపై సస్పెన్షన్ విధించడంపై మంగళవారం తహసీల్ ముందు సమితి నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సమితి మండల అధ్యక్షుడు గణేష్‌మాదిగ, జంగయ్య, దాసు, అంజి, రమేష్, లింగంమూర్తి, జీవన్, నర్సింహ్మ, రాజు, శేఖర్, హరికృష్ణ తదితరులున్నారు.

'చర్యలు తీసుకోవాలి'

నవాబ్‌పేట, జనవరి 2: ఎంఈవో అనంతప్పపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న డీఈవోపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా నాయకుడు రాంచంద్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొందరు ఉపాధ్యాయులు, డీఈవో కుమ్మక్కై, ఎలాంటి నివేదికలు లేకుండానే సస్పెన్షన్ చేసేందుకు రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు బాలయ్య, కృష్ణ, యాదవ్ ఉన్నారు.


విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఐఎస్ఎస్ సంస్థ ప్రతినిధులు

విద్యార్థులకు ప్లేట్ల వితరణ

జడ్చర్ల అర్బన్, జనవరి 2: బాదేపల్లి పట్టణంలోని నలంద విద్యాలయంలో మంగళవారం ఐఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు 40 మంది పేద విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సాదిక్ మాట్లాడుతూ భవిష్యత్ లో తమకు చేతనైన మరిన్ని సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు శ్రీనివాసులు, విష్ణు, మధు, శిరీష, గణేష్, స్వామి, కళ్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం


జడ్చర్లలో సీఎం, మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు, రైతులు

జడ్చర్ల, జనవరి 2: వ్యవసాయానికి 24గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేస్తూ నిర్ణయం తీసుకుని, అమలుపరుస్తున్నందున ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి చిత్రపటానికి స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడ్గల్‌యాదయ్య, ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, జడ్పీటీసీ సభ్యురాలు జయప్రద, కొంగళిజంగయ్య, మురళీ, సీతారాంరావు, చాంద్‌ఖాన్, శ్రీశైలంయాదవ్, ఇమ్ము, శ్రీకాంత్, మొగులయ్య, యాదయ్యగౌడ్, శంకర్, సుగుణమ్మ, సునీత్‌కుమార్, నాగిరెడ్డి, బీంరాజ్ తదితరులున్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

జడ్చర్ల అర్బన్, జనవరి 2: నిమ్నవర్గాల్లో చదువు ద్వారా చైతన్యం తీసుకువచ్చిన సావిత్రీబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని బీసీ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోరంట్ల కృష్ణయాదవ్ అన్నారు. జడ్చర్ల మండలం బూర్గుపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ పెద్దగొల్ల కొండయ్య ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణయాదవ్ మాట్లాడారు. హెచ్ ఎం నీలమోహన్ , ఉపాధ్యాయులు సుగుణ, కృష్ణయ్య, విద్యాకమిటీ చైర్మన్ కొండయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాములు, జహంగీర్, వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ యాదయ్య, శరత్ , శంకర్, వెంకటేష్, అంగన్ వాడీ టీచర్‌లు పద్మ, భీమమ్మ, కొండమ్మ, అంజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

'వికారాబాద్‌లో కలిపేవరకు పోరాటం ఆగదు'

నవాబ్‌పేట, జనవరి 2: మండలంలోని విలీన గ్రామాలైన కొత్తపల్లి, కన్మన్ కల్వ, మరికల్, చాకలిపల్లి, మల్కాపూర్ గ్రామాలను వికారాబాద్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ మరికల్ గ్రామస్తులు నిర్వహిస్తున్న ధర్నా మంగళవారం 16వ రోజుకు చేరుకుంది. రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ వీరసింహారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడారు.

మక్తల్

'పాలమూరులో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి'

ఊట్కూర్, జనవరి 2: టీఆర్టీ పరీక్షను రాసే లాంగ్వేజ్ పండిత్ అభ్యర్థులకు పాలమూరులోనే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీవీవీ జిల్లా సమన్వయకర్త బి.మహేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థుల పరీక్ష కేంద్రాలను పాతజిల్లా ప్రకారం ఏర్పాటుచేసి పండిత్ అభ్యర్థులకు హైదరాబాద్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేయడం సరైంది కాదని అన్నారు. టీఆర్టీ దరఖాస్తు గడువును పెంచిన నేపథ్యంలో పరీక్ష కేంద్రాన్ని సైతం మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సినిమా సమాచారం

మక్తల్

వెంకటరమణ :	ఎంసీఏ
రాఘవేంద్ర :	2కంట్రీస్

మద్దూర్

సత్యనారాయణ :	ఆక్సిజన్

కోస్గి

శ్రీలక్ష్మి :	ఎంసీఏ

హలో ఆంధ్రజ్యోతి

మక్తల్ :	9440420969
మక్తల్ టౌన్ :	9440682199
మక్తల్ రూరల్ :	9959123341
కోస్గి :	9908719892
కోస్గి రూరల్ :	9951770008
ఊట్కూర్ :	7702888854
మాగనూర్ :	9542762484
నర్వ :	9959544256
కృష్ణ :	9618122349
మద్దూర్ :	9441705686

సాగుకు సమాయత్తం

- మక్తల్ పెద్ద చెరువు కింద వరినాట్లు
- ఎనిమిదేళ్ల తర్వాత నిండిన మక్తల్ పెద్దచెరువు
- సంతోషంలో రైతులు



వరినాట్లు వేస్తున్న కూలీలు

మక్తల్‌టౌన్, జనవరి 2: మక్తల్ పెద్ద చెరువు కింద వరినాట్లు జోరందుకున్నాయి. చెరువు కింద శిఖం భూమి 500ల ఎకరాలకు పైగా ఉంది. గత ఎనిమిదేళ్ల నుంచి సరైన వర్షాలు లేక చెరువు నిండలేదు. దీంతో చెరువు కింద నాట్లు వేయకపోవడంతో ముళ్లపొదలు పెరిగాయి. ఈయేడాది వర్షాలు కురియడంతో పాటు సంగంబండ ప్రాజెక్టు నుంచి మక్తల్ పెద్దచెరువుకు పాటుకాల్వ ద్వారా నీరు వదలడంతో పూర్తిస్థాయిలో నిండి అలుగు పారింది. రబీ సీజన్ లో రైతులు వరి నాట్లను సిద్ధం చేశారు. గత పదిరోజుల నుంచి కూలీలకు పనులు దొరకడంతో చెరువు కింద వరినాట్లు వేశారు. ఈయేడాది పూర్తిస్థాయిలో నీరు నిండి ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆనందంగా ఉంది..



ఈయేడాది సంగంబండ ప్రాజెక్టు నుంచి కాల్వ తీసి చెరువు నింపడంతో ఆనందంగా ఉంది. ఈ చెరువు కింద నాకున్న ఎనిమిది ఎకరాల పొలంలో వరి నారు పోశా. ఎమ్మెల్యే చొరవ తీసుకొని చెరువు నింపడంతో రైతులు ఆనందంగా ఉన్నారు.

- మధుసూదన్ రెడ్డి, మక్తల్.

సంక్షిప్తంగా..

లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి మూడు నామినేషన్లు

మక్తల్ రూరల్, జనవరి 2: మండలంలోని లింగంపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నిక దృష్ట్యా మంగళవారం మూడు నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి శంకరచారి తెలిపారు. ఎంపీటీసీ లింగప్ప భార్య లింగమ్మతో పాటు రాములు, లక్ష్మణ్‌లు నామినేషన్లు వేశారన్నారు. 3న పరిశీలన, 6న ఉపసంహరణ, అదేరోజు బరిలో ఉన్న వారికి గుర్తులు కేటాయిస్తామన్నారు. ఈ నెల 11న పోలింగ్, 13న ఫలితాల వెల్లడి ఉంటుందని వివరించారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

నర్వ, జనవరి 2: మండలంలోని కన్మనూర్ గ్రామ ఎంపీటీసీ స్థానానికి మంగళవారం ఐదు నామినేషన్లు వచ్చాయి. కాంగ్రెస్ నుంచి చిలకమ్మ, బుజ్జి, టీఆర్ఎస్ నుంచి గోవిందమ్మ, బొజ్జమ్మ, స్వతంత్ర అభ్యర్థిగా ఉమాదేవిలు నామినేషన్లు వేశారని ఎంపీడీఓ రాఘవ తెలిపారు. బుధవారం ఉదయం 11గంటల నుంచి స్క్రూట్నీ ఉంటుందని, 6న విత్ డ్రా, 11న ఓటింగ్, 13న కౌంటింగ్ ఉంటుందని వివరించారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మక్తల్ రూరల్, జనవరి 2: మండలంలోని జక్లేర్‌లో అయ్యప్ప పడిపూజను మంగళవారం అయ్యప్ప భక్తులు ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు స్వాములు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మార్కెట్ చైర్మన్ నర్సింహగౌడ్‌ను స్వాములు సన్మానించి, జ్ఞాపికను అందించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి, నాయకులు రాజులఆశిరెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు

మక్తల్ రూరల్, జనవరి 2: మండలంలోని భూత్పూర్‌లో ఉర్సు ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫతేహాలు సమర్పించి ప్రత్యేక వంటకాలతో మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమ్మ, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు ఆనంద్, శేఖర్, రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంబురాలు జరుపుకున్న టీఆర్ఎస్ శ్రేణులు

నర్వ, జనవరి 2: రైతాంగ అభివృద్ధికి నిరంతరం 24 గంటల విద్యుత్ ను అందించి వారి సంక్షేమానికి పెద్దపీట వేసినందుకు గాను సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం పశువుల సంతలో టీఆర్ఎస్ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణాలో సాగు కోసం 24 గంటల కరెంటును ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో టీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ ప్రకాష్‌రెడ్డి, చుక్క చిన్నఆశిరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, నాగిరెడ్డి, రామన్ గౌడ్, విజయ్, జనార్దన్ , రాము, రామన్ గౌడ్, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి'



తహసీల్దార్‌కు వినతిని అందిస్తున్న భవన కార్మిక సంఘం నాయకులు

మక్తల్‌టౌన్, జనవరి 2: ప్రతి ఒక్కరు మరుగుదొడ్డిని నిర్మించుకొని ఆత్మగౌరవం కాపాడుకోవాలని తహసీల్దార్ ఓంప్రకాష్, సర్పంచ్ భాగ్యచంద్రకాంత్ గౌడ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని వార్డుల్లో డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లికార్జున్ , కొండయ్య, రేణుకానర్సింహా, వెంకటమ్మ, కార్యకర్తలు శ్రీలత, ప్రియదర్శిని, వెంకటమ్మ, కరుణశ్రీ, మంజుల, ఉమ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

జైభవాని మాత భవన కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మక్తల్ గ్రామసభలో భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించాలని కోరుతూ సర్పంచ్ భాగ్యచంద్రకాంత్ గౌడ్, తహసీల్దార్ ఓంప్రకాష్‌కు కార్మిక సంఘం నాయకులు వినతిని అందించారు. సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సాయిలు, నాయకులు వెంకటేష్, గోవర్ధన్ , రాజు, కృష్ణ, వెంకటేష్ తదితరులున్నారు.

'పశువులకు గాలికుంటు టీకాలు వేయించండి'

మాగనూర్, జనవరి 2: చలికాలంలో పశువులకు వచ్చే గాలికుంటు నివారణ టీకాలను విధిగా వేయించాలని పశువైద్యాధికారి మదన్ కోరారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, లింగంపల్లి గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాక్సిన్ ను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందని, టీకాలను పశువులకు విధిగా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో యశోద, రాంచందర్, వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కృష్ణలో... : మండలంలోని తంగడిగి, కుసుమూర్తి, కున్ని గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పశువైద్య అధికారి సురేంద్ర పంపిణీ చేసి, మాట్లాడారు. సిబ్బంది లింగప్ప, మల్లికార్జున్ , హన్మంత్ రావు ఉన్నారు.

మత్స్యకార మహాగర్జన వాల్‌పోస్టర్ విడుదల

కోస్గి రూరల్, జనవరి 2: సమస్యల పరిష్కారం కోరుతూ జనవరి 5న ఛలో శంషాబాద్‌కు పిలుపునిచ్చినట్లు మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు తెలుగు సత్తయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్ వద్ద మత్స్యకార మహాగర్జన వాల్‌పోస్టర్‌ను వారు విడుదల చేశారు. రాష్ట్రంలో 70-80 లక్షల మంది ముదిరాజ్ మత్స్యకారులు ఉన్నారని, వారికి బడ్జెట్ జనాభా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే, 50సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారునికి రూ.3వేలు తగ్గకుండా పింఛన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు తుడుమ్ శ్రీనివాస్, మొగులయ్య, నర్సింలు, కాశీం, వెంకటయ్య, లాలప్ప, అనుమప్ప, రాములు, యాదయ్య, చెన్నయ్య, శేఖర్, ఎల్లప్ప, కుర్మయ్యలు పాల్గొన్నారు.

చలో నాగార్జునసాగర్ వాల్‌పోస్టర్ విడుదల

మక్తల్‌టౌన్, జనవరి 2: ఈనెల 6, 7 తేదీల్లో నాగార్జున్ సాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు వాల్‌పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. చలో మాదిగ.. చలో నాగార్జునసాగర్ రాజకీయ శిక్షణ తరగతులకు రెండు రాష్ట్రాల నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరవుతారని, సమావేశంలో బడుగు, బలహీన వర్గాల జీవన స్థితిగతులపై, దళితులను చిన్నచూపు చూస్తున్న ప్రభుత్వాలపై తదితర అంశాలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశాలకు ఉమ్మడి రాష్ట్రాల నుంచి సభ్యులు హాజరై, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్ విడుదల



ఊట్కూర్ తహసీల్ వద్ద వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న తహసీల్దార్ తిరుపతయ్య

ఊట్కూర్, జనవరి 2: కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 7న గజ్వేల్‌లో నిర్వహించతలపెట్టిన ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను మంగళవారం తహసీల్ ఆవరణలో తహసీల్దార్ తిరుపతయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం కారణంగా ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. టీఎస్‌సీపీఎస్‌ఈయు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవర్దన్, రాజేష్‌ఖన్నాలు మాట్లాడుతూ ధర్మదీక్షకు మండలం నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి ఐక్యతను చాటాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నాగన్న, తపస్ గౌరవ అధ్యక్షుడు నర్సింగప్ప, ఆర్ఐ సతీష్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి బన్నేష్, సభ్యులు ఆనంద్ భీమయ్య, బాలరాజ్, సుధాకర్‌రెడ్డి, సిద్ధప్ప, స్వరూపరాణి, అనిత, చంద్రకళ, శశిరేఖ, వెంకటేశ్వరమ్మ, పృథ్వీరాజ్ తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతిలో వార్తల కోసం.. 9440420969 | ఆంధ్రజ్యోతి దిన పత్రిక కోసం... 8008678007 | ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం.. 9985411463



ఎస్‌ఎల్‌డీసీ ప్రిన్సిపాల్‌కు సన్మానం

నారాయణపేట రూరల్, జనవరి 2 : ఎస్‌ఎల్‌డీసీలో పీడీగా పనిచేసి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందిన సత్యభాస్కర్‌రెడ్డిని మంగళవారం విండో అధ్యక్షుడు సత్యాదవ్, బీజేవైఎం నేత శెట్టి మహేష్ ఆధ్వర్యంలో స్థానికంగా సన్మానించారు. కార్యక్రమంలో భరత్, ప్రేంరాజ్, నరేష్, చిన్న, అనిల్, సురేష్, సాయిబాబా ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా ఛండీ హోమం

నారాయణపేట, జనవరి 2 : స్థానిక శక్తిపీఠంలో మంగళవారం స్వామి శాంతానంద్ పురోహితX ఆధ్వర్యంలో ఛండీ హోమం ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి కావడంతో సామూహిక సత్యనారాయణ వ్రతాలను చేపట్టారు.

పేటలో కల్లు విక్రయాలు బంద్

నారాయణపేట, జనవరి 2 : పట్టణంలో రెండ్రోజుల నుంచి కల్లు విక్రయాలు బంద్ అయ్యాయి. దాంతో పలువురు కల్లు ప్రియులు పరిసర గ్రామాలైన పేరపళ్ల, సింగారం, ఎక్లాస్పూర్, భైరంకొండ తదితర గ్రామాలకు పరుగులు తీస్తున్నారు. పేటలో కల్లు సొసైటీని నడుపుతున్న వ్యాపారుల మధ్య విభేధాలు ఏర్పడి విక్రయాలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

'మత సామరస్యాన్ని కాపాడాలి'

నారాయణపేట, జనవరి 2 : మత సామరస్యానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని బువ్వమ్మ గుట్ట దర్గా కమిటీ అధ్యక్షుడు నవాజ్ మూసా కోరారు. మంగళవారం స్థానిక జామా మస్జీద్‌లో నిర్వహించిన ఇమామ్, మోజాంల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగత్యాల సంఘటనను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో తఖీ చాంద్, రఫీక్ చాంద్, దస్తగిరి చాంద్, ఖయ్యూం పాల్గొన్నారు.

ఉపాధి ఆడిట్ బృందం రాక

నారాయణపేట రూరల్, జనవరి 2 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పేట మండలంలో గతేడాది జనవరి నుంచి అక్టోబర్ నెలాఖరు వరకు రూ.3కోట్ల37లక్షలతో చేసిన పనులకు గాను 9వ సామాజిక తనిఖీ నిర్వహించేందుకు ఆడిట్ బృందం మంగళవారం మండలానికి చేరుకుంది. ఎస్ఆర్పీ ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలోని ఆడిట్ బృందం సభ్యులు బుధవారం నుంచి గ్రామాల్లో పర్యటించనున్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి : టీడీపీ

నారాయణపేట రూరల్, జనవరి 2 : టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిరుపేదలకు వెంటనే మంజూరు చేయాలని టీడీపీ నాయకుడు ఎ.వీరణ్ణ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

న్యాయ సదస్సు విజయవంతం

నారాయణపేట రూరల్, జనవరి 2 : మండలంలోని కోటకొండలో మంగళవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు విజయవంతమైంది. సీనియర్ సివిల్ జడ్జి టి.జయలక్ష్మి విద్యార్థుల హక్కుల గురించి వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణయ్యగౌడ్, సురేందర్, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం

దామరగిద్ద, జనవరి 2 : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం హాకా అధికారులు ప్రారంభించారు. మొదటి రోజు 450 క్వింటాళ్ల వరకు కందులను కొనుగోలు చేశారు.


బీజేపీ కీలక నేతల భేటీ

నారాయణపేట, జనవరి 2 : బెంగళూర్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జాతీయ కార్యదర్శి మురళిధర్‌రావుతో పాటు ఆంధ్ర, తెలంగాణ ముఖ్య నేతలు భేటీ అయ్యారు. త్వరలో నిర్వహించనున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ కీలక సమావేశానికి తాము హాజరైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్X లో తెలిపారు.

మూన్నెళ్లలో 3 కోట్లు వసూలయ్యేనా..?

▸▸ పుర పన్నుల వసూళ్లపై సిబ్బంది గురి

నారాయణపేట, జనవరి 2 : ఈ ఏడాది మార్చి నెలాఖరు లోపు రూ.3 కోట్ల పన్నుల వసూళ్లు ఏమేరకు చేస్తామనే సంశయంతో మున్సిపల్ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి నుంచే వసూళ్లపై దృష్టి కేంద్రీకరించారు. మున్సిపాలిటీలో నివాసాలు 7,662, వాణిజ్య సముదాయాలు 1,207 ఉన్నాయి. గతేడాది రూ.2కోట్ల డిమాండ్ ఉండగా జియో ట్యాగింగ్‌తో నివాసాల సముదాయం పెరగడంతో పాటు పన్నులు కాస్తా పెరిగి ఈ ఏడాది రూ.3కోట్ల పన్నుల డిమాండ్‌కు చేరింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3.01 కోట్ల పన్నుల వసూళ్లకు గాను కేవలం రూ.24లక్షలు మాత్రమే వసూలు కావడంతో రూ.2.78 కోట్ల బకాయి పన్నులను సిబ్బంది రాబట్టాల్సి ఉంది. రూ.3కోట్ల పన్నుల డిమాండ్‌కు గాను ఏరియాస్ రూ.1.40 కోట్లు, కరెంట్ బకాయి రూ.1.61 కోట్లుగా ఉంది. డిసెంబర్ నెలలో మున్సిపల్ సిబ్బంది ఓటరు జాబితా విధుల్లో బిల్ కలెక్టర్లు నిమగ్నం కావడంతో పన్నుల వసూళ్లకు ఆటంకం కల్గింది. డిమాండ్ నోటీసులను ఇంటింటికి పంపిణీ చేసేందుకు పది రోజులుగా సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. కమిషనర్ సురేష్ నేతృత్వంలో ఆర్ఐ రమేష్ ఆధ్వర్యంలో నలుగురు బిల్ కలెక్టర్ల బృందం సిబ్బందితో పన్నుల వసూళ్ల కోసం మున్సిపాలిటీలో ఇంటింటి బాట పట్టనున్నారు. రోజు వారిగా బిల్ కలెక్టర్లు తమ పరిధిలో పన్నులను అధిక మొత్తంలో రాబట్టాలనే లక్ష్యంతో ప్రణాళికను రూపొందించుకొని వసూళ్లపై దృష్టి సారించారు.



నారాయణపేట పట్టణ ముఖచిత్రం

అభివృద్ధికి తోడ్పడాలి..



ప్రజలు తమ నివాసాలు, వాణిజ్య సముదాయాలకు సంబంధించిన పన్నులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి చేయూత ఇవ్వాలి. పన్ను డిమాండ్ నోటీసుల జారీ ప్రక్రియ పూర్తి దశకు చేరింది. నలుగురు బిల్ కలెక్టర్ల ఆధ్వర్యంలో సిబ్బంది నాల్గు బృందాలుగా ఏర్పడి పన్నులను వసూలు చేయనున్నారు. సిబ్బంది సమష్టి కృషి, పాలకులు, ప్రజల సహకారంతో వంద శాతం పన్నులు రాబడుతాం.

● సురేష్, పుర కమిషనర్, నారాయణపేట

నేడు అయ్యప్పస్వామి 26వ మహా పడిపూజ

నారాయణపేట, జనవరి 2 : స్థానిక చౌక్ బజార్‌లో అయ్యప్ప స్వామి 26వ మహా పడిపూజను బుధవారం వైభవోపేతంగా నిర్వహించేందుకు గురు స్వాములు, అయ్యప్ప భక్త బృందం భారీ ఏర్పాట్లను చేపట్టింది. నారాయణపేటలో అయ్యప్ప మహాపూజ 25 ఏళ్లుగా కొనసాగుతూ వస్తుంది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి 26వ మహా పూజ గురుస్వాములు అప్పీ, గట్టు విజయ్, కాకర్ల భీమయ్య తదితరుల ఆధ్వర్యంలో బసవేశ్వర దేవాలయం వద్ద నిర్వహించనున్నారు. ఉదయం 8గంటలకు స్థానిక బారంబావి శివాలయం నుంచి కలశం ఊరేగింపు చేపట్టి పురవీధుల గుండా బసవేశ్వర దేవాలయం వరకు నిర్వహించనున్నారు. అనంతరం భజన సంకీర్తనల మధ్య స్వామి వారి మహాపూజ కొనసాగుతుంది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి, 18వ పాదం గురు స్వాములకు సన్మానించానున్నారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన వితరణ చేపట్టనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అయ్యప్ప భక్త బృందం కోరుతోంది.

స్వచ్ఛ భారతX అమలుపై అధికారుల పరిశీలన



పేట గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారి ప్రశాంతX , కమిషనర్ తదితరులు

నారాయణపేట, జనవరి 2 : స్వచ్ఛ భారతX అమలుపై కేంద్ర క్వాలిటీ కంట్రోల్ అధికారి ప్రశాంతX మంగళవారం పట్టణంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా దయానంద విద్యామందిర్ పాఠశాలకు వెళ్లి మరుగుదొడ్లు, మూత్రశాలలతో పాటు వ్యక్తిగత పారిశుధ్య సేవలకు సంబంధించి పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. రిటైర్డ్ హెచX ఎం కృష్ణ భగవానX ను అడిగి పలు అంశాలను తెలులుకున్నారు. యాద్గీర్ రోడ్డులోని గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి పారిశుధ్య సేవలతో పాటు బాతX రూం, మరుగుదొడ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన ప్రాంతాలైన సింగార్ బేస్, బహార్‌పేట్, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్‌లలో పారిశుధ్య సేవలతో పాటు మరుగుదొడ్లు లేక బహిర్భూమికి వెళ్తున్న వారి గురించి ఆరా తీశారు. మున్సిపాలిటీలో ఏ విధంగా స్వచ్ఛ భారతX అమలవుతుందనే అంశంపై అధికారులతో సమీక్షించి ఆనX లైనX క్రోడికరణపై చర్యలు తీసుకున్నారు. కేంద్ర క్వాలిటీ కంట్రోల్ అధికారి వెంట పేట మున్సిపల్ కమిషనర్ సురేష్, ఏఈ మహేష్, సిబ్బంది తదితరులున్నారు.

'టోకెన్లు లేకుండా కందులు కొనుగోలు చేయాలి'

నారాయణపేట రూరల్, జనవరి 2 : రైతులు వ్యవసాయ మార్కెట్‌కు విక్రయానికి తెచ్చిన కందులను టోకెన్లు ఇవ్వకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును మంగళవారం ఆయన సందర్శించి తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం కందుల ధర ప్రైవేట్‌గా రూ. 3,301నుంచి రూ.4,800ల వరకు పలుకుందన్నారు. కానీ ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తే రూ. 5,450 రావడానికి అవకాశముంటుందన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే టోకెన్లు లేకుండా కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన మార్కెట్ సూపర్‌వైజర్ భారతి బుధవారం నుంచి టోకెన్లు లేకుండా కొనుగోలు చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, కన్యప్ప, వెంకటయ్య, భీమప్ప, హన్మంతు, ప్రశాంత్, నర్సిములు, హాజీ మలంగ్, అంజి, సాయికుమార్ పాల్గొన్నారు.

'కొనుగోలు కేంద్రాలను పెంచండి'

వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం కంది కొనుగోలు కేంద్రాలను పెంచాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును ఆయన సందర్శించి మాట్లాడారు. మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాలను 4కు పెంచి యార్డుకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు. తేమ శాతం తక్కువగా ఉందనే కారణంతో రైతులను వేధించడం తగదన్నారు. గతేడాది లక్ష క్వింటాళ్ల కందులను కొనుగోలు చేస్తు ప్రస్తుతం కనీసం వేయి క్వింటాళ్ల కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. కార్యక్రమంలో బలరామ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివవీరారెడ్డి, నాయకులు జి.వెంకట్రామారెడ్డి, బాల్‌రాం, అంజిలయ్యగౌడ్, బాలప్ప, కాశప్ప, దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.



హాకా అధికారితో మాట్లాడుతున్న నాయకులు

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	హలో
మహేశ్వరి	2 కంట్రీస్
బాబా 70 ఎంఎం	ఎంసీఏ
బాబా 35 ఎంఎం	కుటుంబ కథా చిత్రమ్

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	10	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	40
పాలకూర	40	బీర్నీస్	40
క్యాబేజీ	40	క్యారెట్	40
వంకాయ	30	చౌళకాయ	60

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,500
కిలో వెండి	రూ.40,000

పుర అధికారుల ఫోనX నెంబర్లు

హోదా	పేరు	ఫోన్ నెంబర్
కమిషనర్	సురేష్	9618099288
ఇంజనీర్	మహేష్	9052158056
టీపీఎస్	శ్రావణి	9908897774
టీపీబీఓ	లాలప్ప	9177371660
అకౌంటెంట్	స్వాతి	9618099144
టెక్నికల్ ఆఫీసర్	రాజునాయక్	8801268951
శానిటరీ ఇనX స్పెక్టర్	కేశవులు	9652177299
శా.ఇనX స్పెక్టర్-2	శ్రీధర్	9848235495
సీ.అసిస్టెంట్	యూసూఫ్	9918099133
జూ.అసిస్టెంట్	రమేష్	9618099122
జూ.అసిస్టెంట్	మణ్యం	7732015392
బిల్ కలెక్టర్	పి.రమేష్	9618099322
బిల్ కలెక్టర్	ముస్తఫా	9885851235
బోర్‌వెల్ ఆపరేటర్	అనంతయ్య	7386695325

దళితులకు భూ పట్టాలివ్వాలని వినతి

నారాయణపేట రూరల్, జనవరి 2 : మండలంలోని అమ్మిరెడ్డిపల్లి శివారులో గల ప్రభుత్వ భూమిలో దళితులకు భూ పట్టాలివ్వాలని మంగళవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏఓ ఇతిరాజ్‌కు పీవైఎల్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ప్రశాంత్, అంజనేయులు, నరేష్, నర్సిములు, సాయికుమార్ ఉన్నారు.



సందడిగా హాకా కొనుగోలు కేంద్రం

నారాయణపేట, జనవరి 2 : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని హాకా కొనుగోలు కేంద్రంలోని గోదాంలో అన్నదాతలు కందులను తూకాలు చేసుకునేందుకు భారీగా వచ్చారు. పరిసర గ్రామాల నుంచి ట్రాక్టర్లు, ఆటోల ద్వారా కందుల బస్తాలను తీసుకువచ్చి తేమ శాతాన్ని పరిశీలింపజేసి టోకెన్లు పొంది రైతులే బస్తాలను గోదాంలోకి మోస్తూ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హామాలీలు మాత్రం కాటాలు చేసి సంచులను కుట్టి అన్ లోడింగ్ చేసేందుకు చర్యలు చేపట్టారు. మంగళవారం కొనుగోళ్లు, కాటాలతో గోదాంలోని కొనుగోలు కేంద్రం కిటకిటలాడింది. హాకా కొనుగోలు ఇన్ చార్జి మూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది మూడు కాటాల నుంచి తూకాలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటివరకు దాదాపు 1,300 క్వింటాళ్ల కందిని సేకరించారు. తేమ 12 శాతం లోపు రాని ధాన్యాన్ని గోదాం ముందే యార్డు ఆవరణలో రైతులు ఆరబెడుతూ కానవచ్చారు.

ధాన్యం క్రయవిక్రయాల జోరు..

స్థానిక మార్కెట్ యార్డుకు మంగళవారం కందులు 963 క్వింటాళ్లు విక్రయానికి రాగా క్వింటాలుకు గరిష్ఠ ధర రూ.4,832, కనిష్ఠం రూ.3,301, వరి సోనా 44క్వింటాళ్లు రాగా గరిష్ఠం రూ.2,212, కనిష్ఠం రూ.1,569, వరి హంస 9 క్వింటాళ్లు రాగా గరిష్ఠం రూ.1,879, కనిష్ఠం రూ.1,591, ఉల్లి 111 క్వింటాళ్లు రాగా క్వింటాలుకు గరిష్ఠ ధర రూ.3,200, కనిష్ఠ ధర రూ.2వేలు పలికింది.



కొనుగోలు కేంద్రంలో శ్యాంపిల్స్ చూపించేందుకు బారులు తీరిన రైతులు

ధన్వాడ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9000101469
ఎంపీడీఓ	8008901054
ఈఓపీఆర్డీ	8008366944
ఈజీఎస్ ఏపీఓ	7095503884
పంచాయతీ రాజ్ ఏఈ	9441278959
పశు వైద్యఅధికారి	9676135476
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660182
ట్రాన్స్‌కో ఏఈ	9440813466
ఎంఈఓ	9885583716
ఏపీఎం	8790990519
వైద్యఅధికారి	9966699774



కందులను పరిశీలిస్తున్న నాఫెడ్ అధికారి

నాఫెడ్ డిప్యూటీ మేనేజర్
ఆకస్మిక తనిఖీ

ధన్వాడ, జనవరి 2 : నాఫెడ్ హైదరాబాద్ బ్రాంచి డిప్యూటీ మేనేజర్ విజయ్‌కుమార్ మంగళవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తమ సంస్థ ద్వారా హమాలీ ఖర్చు కింద బస్తాకు రూ.5 చెల్లిస్తున్నామన్నారు. ఇక్కడ కంది కొనుగోళ్లను విజయవంతంగా కొనసాగిస్తున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. వాస్తవంగా కందులు విక్రయించిన రైతులకు వారం రోజుల్లోపే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కానీ కొనుగోలు చేసిన కందులు ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు చేరడానికి ఆలస్యం అవుతున్నందున విక్రయించిన రైతులకు డబ్బులు వచ్చేందుకు పక్షం రోజులు పడుతుందన్నారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, సీఈఓ వెంకట్రాములు, రైతు నాయకులు రమేష్ గుప్తా, రామకృష్ణారెడ్డి, సూరిగౌడ్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

ధన్వాడ, జనవరి 2 : రైతుల అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ ను సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం టీఆర్‌ఎస్ నాయకులు, అన్నదాతలు స్థానికంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గౌని నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో రైతుల అవసరాలకు 24 గంటల పాటు విద్యుత్ ను సరఫరా చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, డిక్యానాయక్, రాజేశ్వరి, బాలయ్యగౌడ్, రఘువీర్, బాల్‌రెడ్డి, రహమాన్ , డీలర్ బాబా, లక్ష్మణ్‌గౌడ్, చాకలి బాబు, గోటూర్ వెంకటయ్య, పటేల్ నర్సిములు, సంజీవ్, గజ్జి శేఖర్, సూరిగౌడ్, అశోక్, హన్మంత్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఎస్‌ఆర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

జీపీఎఫ్‌పై ఆంక్షలను తొలగించాలి : పీఆర్టీయూ టీఎస్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ టీఎస్ నాయకులు

నారాయణపేట రూరల్, జవవరి 2 : ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ జీత భత్యాల నుంచి జీపీఎఫ్‌లో డబ్బులు జమ చేసి అవసరమైనప్పుడు తీసుకోవడంపై ఆంక్షలు విధించడం తగదని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు వెంకట్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మార్సీలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశలో ఎంఈఓ రాములు, సంఘం రాష్ట్ర సహ అధ్యక్షుడు వి.సంతోష్‌కుమార్, మండల అధ్యక్ష, కార్యదర్శులు వై.జనార్దన్‌రెడ్డి, రఘువీర్, నరేష్, లక్ష్మారెడ్డి, సత్యానారాయణ, శ్యాంప్రసాద్‌రెడ్డి, భాగ్యరేఖ ఉన్నారు.



మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ధన్వాడ / మరికల్, జనవరి 2 : పీఆర్టీయూ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ధన్వాడ ఎమ్మార్సీ భవనం, మరికల్ బాలుర ఉన్నత పాఠశాలల ఆవరణల్లో ఆ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో కొత్త ఏడాది సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ కవిత, ఎంపీపీ లకాకుల శశికళ, వైస్ ఎంపీపీ రాంచంద్రయ్య, ఎంఈఓ సంగీత, సర్పంచ్ ఇందిరమ్మ, ఎంపీటీసీలు మల్లయ్య, రాజేశ్వరి, హెచ్ ఎం తిమ్మారె డ్డి, వెంకట్రాములు, బాల్‌రాజ్, ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి, నాయకులు కిష్టయ్య, ఊసు రవి, పద్మ, శ్రీనివాసులు, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధన్వాడ, మరికల్‌లలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ నాయకులు, ప్రజాప్రతినిధులు

సంక్షిప్త వార్తలు

కాస్మోటిక్ కిట్ పంపిణీ

ధన్వాడ, జనవరి 2 : స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు మంగళవారం ఎంఈఓ సంగీత కాస్మోటిక్ కిట్‌లను పంపిణీ చేశారు. అంతకుముందు ఆమె పాఠశాలలో నిర్వహిస్తున్న త్రీ ఆర్స్ అమలును పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి గంగమ్మ, జ్యోతిర్మయి, జయేంద్ర, నారాయణచారి పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్సై

ధన్వాడ, జనవరి 2 : క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎస్సై జానకీరాంరెడ్డి అన్నారు. దివంగత చిట్టెం కేశవర్ధన్ రెడ్డి జ్ఞాపకార్థం స్థానిక క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీని మంగళవారం ఆయన సందర్శించి క్రీడాకారులను ఉత్తేజపరిచేందుకు కాసేపు బ్యాటింగ్ చేశారు. కార్యక్రమంలో ధన్వాడ క్రికెట్ క్లబ్ సభ్యులు రవి, ఎండీ యూసూఫ్, దీపక్, కార్తీక్‌గౌడ్, మహబూబ్‌ఖాన్ , జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ కు టీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడి శుభాకాంక్షలు

ధన్వాడ, జనవరి 2 : టీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గండి బాల్‌రాజ్ మంగళవారం మహబూబ్‌నగర్‌లో జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ధన్వాడ, జనవరి 2 : మండలంలోని కంసాన్ పల్లి, ఎంనోన్ పల్లి గ్రామాల్లో మంగళవారం పశు వైద్య అధికారులు గాలికుంటు టీకాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో కంసాన్ పల్లి సర్పంచ్ శాంతమ్మ, ఉపసర్పంచ్ రాములు, అధికారులు రవి, మహదేవ్, వెంకటయ్య ఉన్నారు.

'మెటల్ రోడ్డుగా మార్చాలి'

ధన్వాడ, జనవరి 2 : మండలంలోని చర్లపల్లి పంచాయతీ పరిధిలో గల మీదికుంట తండా రోడ్డును మెటల్‌గా మార్చేందుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ మల్లప్పయాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు.

'మినీ ట్యాంక్ బండ్‌ను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తాం'

మరికల్, జనవరి 2 : మండల కేంద్రంలో చేపట్టిన మినీ ట్యాంక్ బండ్ పనులను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని ఎస్ఈ ఆనంద్ సాగర్ అన్నారు. ఆ పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నియోజకవర్గంలో మొట్ట మొదటి మినీ ట్యాంక్ బండ్ మరికల్‌కు మంజూరైందన్నారు. ఈయన వెంట ఈఈ మోహన్ గౌడ్, డీఈ మల్లయ్య, ఏఈ మంగారెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

ఘనంగా మైసమ్మ జాతర

దామరగిద్ద, జనవరి 2 : స్థానిక వెంకటేశ్వర కాలనీలో వెలిసిన మైసమ్మ జాతర ఉత్సవాలను మంగళవారం స్థానికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ పురవీధుల గుండా బోనాల ఊరేగింపు చేపట్టి ఆలయం వరకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో రాజు, బక్కనర్సప్ప, మాణిక్యప్ప, వెంకటప్ప ఉన్నారు. అదేవిధంగా దామరగిద్ద తండాలో ఆంజనేయ స్వామి జాతరను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో రాము, శరణ్ ఉన్నారు.

దేవరకద్ర

ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతం

భూత్పూర్, జనవరి 2: పౌర్ణమి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని సంజీవరాయుని దేవాలయంలో లలితామాత, వీహెచX పీ మాతృమండలి సంయుక్త ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించారు. ప్రతి పౌర్ణమి రోజు దేవాలయంలో సామూహిక వ్రతాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఎన్నో ఏళ్ల నుంచి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, దంపతులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

11 గ్రామాలకు తారు రోడ్లు

- రూ. 14.78 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ఆరు నెలల్లో పూర్తి - ఎమ్మెల్యే

అడ్డాకుల/ముసాపేట, జనవరి 2: గ్రామాలకు రవాణ సౌకర్యం ఉంటేనే ఆ ఊరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా బీటీ రోడ్డు సౌకర్యం అనేది మారుమూల గ్రామస్థుల ఆకాంక్ష. దశాబ్దాలు నిరీక్షించినా బీటీరోడ్డు సౌకర్యం లేక సమైఖ్య రాష్ట్రంలో కొన్ని గ్రామాలు తల్లడిల్లాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటికి దేవరకద్ర నియోజకవర్గంలోని 36 గ్రామాలకు మాత్రమే బీటీ రోడ్డు సౌకర్యం ఉండేది. నేడు దాదాపు 95 శాతం గ్రామాలకు బీటీ సౌకర్యం ఏర్పడింది. ఈ మధ్య కాలంలో నియోజకవర్గంలోని 11 గ్రామాలకు బీటీరోడ్ల నిర్మాణానికి గాను రూ. 14.78 కోట్లు మంజూరయ్యాయి. దీంతో నియోజకవర్గం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దేవరకద్ర నియోజకవర్గంలోని 11 గ్రామాలకు 20.46 కి.మీ రోడ్లను బీటీగా మార్చడానికి రూ. 14.78 కోట్లు మంజూరయ్యాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడే నాటికి నియోజకవర్గంలో ఉన్న 101 గ్రామపంచాయతీల్లో 36 గ్రామాలకే బీటీ రోడ్లు ఉన్నాయి. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాలకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగడంతో నేడు దేవరకద్ర నియోజకవర్గంలోని 95 శాతం గ్రామాలకు బీటీరోడ్డు కళ సాకారమైంది. తాజాగా నియోజకవర్గంలోని 11 గ్రామాలకు నిధులు మంజూరయ్యాయి.



తారురోడ్డుగా మారనున్న తుంకినీపూర్ కచ్చరోడ్డు

నూతనంగా నిధులు మంజూరైన గ్రామాలు

పల్లమర్రి/ సీసీకుంట	- రూ. 2 కోట్లు	దాసర్‌పల్లి/సీసీకుంట	- రూ. 85 లక్షలు
ముసాపేట/ తిమ్మాపూర్	- రూ 1.50 కోట్లు	ముసాపేట /తుంకినీపూర్	-రూ. 1.50 కోట్లు
కొత్తకోట / నిజింత	- రూ. 1.08 కోట్లు	సీసీకుంట/అమ్మపల్లి	- రూ.0. 85 కోట్లు
అడ్డాకుల/ తిమ్మాయపల్లి	- రూ. 0. 45 కోట్లు	భూత్పూర్/ హస్నాపూర్	- రూ. 2. 40 కోట్లు
దేవరకద్ర / రేకుంపల్లి	- రూ. 0.60 కోట్లు	ముసాపేట / సంకలమద్ది	- రూ. 0. 45 కోట్లు
దేవరకద్ర / ఇస్రంపల్లి	- రూ. 2.80 కోట్లు		



ఆరు నెలల్లో వంద శాతం బీటీ రోడ్లు

నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే నాటికి దేవరకద్ర నియోజకవర్గంలో 36 గ్రామాలకు మాత్రమే బీటీరోడ్ల సదుపాయం ఉండేది. 95 శాతం గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించగలిగాం. మిగితా గ్రామాలకు బీటీరోడ్లు మంజూరు చేసి వంద శాతం బీటీ రోడ్లున్న నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా. మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు వేయడంతో ఆయా గ్రామస్థులు నన్ను ప్రత్యేకంగా కలిసి అభినందనలతో ముంచెత్తడం చాలా సంతోషంగా ఉంది.

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మరుగుదొడ్ల బిల్లుల కోసం ఆందోళన

- ఎంపీడీవో కార్యాలయం ఎదుట

ఫర్దీపూర్ గ్రామస్థుల ధర్నా

చిన్నచింతకుంట, జనవరి 2: చిన్నచింతకుంట మండలంలోని ఫర్దీపూర్ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్నప్పటికి బిల్లులు రాకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట లబ్ధిదారులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు వేణుగోపాల్, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు ఎస్. శేఖర్‌లు మాట్లాడుతూ ఫర్దీపూర్ గ్రామంలో ఆరు నెలల క్రితం మరుగుదొడ్లను నిర్మించుకున్న వారికి నేటికీ బిల్లులు రాలేదని కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యాన్ని చేరుకోలేక పోతుందన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లను నిర్మించుకోవాలంటూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నా నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్‌కు లబ్ధిదారులతో కలిసి వినతి పత్రం అందించారు. సమస్య పరిష్కారం కాకపోతే దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఫర్దీపూర్ గ్రామస్థులు బురాన్నప్ప, శ్రీనివాసులు, మోహనX రెడ్డి, బీరప్ప, వెంకటన్న, ఆంజనేయులు, పారిజాత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న లబ్ధిదారులు



వినతిపత్రం ఇస్తున్న లబ్ధిదారులు

సంక్షిప్త వార్తలు

మరుగుదొడ్లపై అవగాహన

దేవరకద్ర, జనవరి 2: మండలంలోని 19 గ్రామాల్లో మరుగుదొడ్లపై ప్రజలకు కళాజాతర బృందం అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరు కూడ మరుగుదొడ్లను నిర్మించుకొని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ఆట పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కూడ మరుగుదొడ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి రూ. 12వేల నిదులు అందిస్తుంది. కనుక ప్రతి ఒక్కరు కూడ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని తెలిపారు.

గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం

దేవరకద్ర, జనవరి 2: గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని దేవరకద్ర సర్పంచX శోభా, ఈఓ సుదర్శనX అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామంలోని వివిధ వార్డుల్లో ఏవైన సమస్యలుంటే గుర్తించాలని వార్డు నెంబర్లకు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి. వార్డులల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు లేని వార్డులను గుర్తిస్తే త్వరలోనే నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచX రాందాస్, వార్డు మెంబర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే

ముసాపేట, జనవరి 2: మండలంలోని సంకలమద్ది, చక్రాపూర్ గ్రామాలకు చెందిన యువకులకు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో క్రికెట్ కిట్లను అందజేశారు. గతంలో ఆయన గ్రామాలకు వెళ్లిన్నప్పుడు స్థానిక యువకులు క్రికెట్ కిట్ కావాలని కోరడంతో వారందరికి నూతన సంవత్సర కానుకగా కిట్లు అందజేశారు. కార్యక్రమంలో నాగార్జునX రెడ్డి, భాస్కర్ గౌడ్, ఇంద్రయ్యసాగర్, పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల అందజేత

అడ్డాకుల/ముసాపేట, జనవరి 2: అడ్డాకుల, ముసాపేట మండలాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. అడ్డాకుల మండలం గుడిబండ గ్రామానికి చెందిన వెంకటమ్మ, తిమ్మాయపల్లి తండాకు చెందిన సీతమ్మ, ముసాపేట మండలం నందిపేటకు చెందిన రాజేశ్వరమ్మలకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగార్జునX రెడ్డి, మహమూద్, చిన్నారెడ్డి, ఇంద్రయ్య సాగర్, శివరాములు, శ్రీకాంతX , పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

సీసీకుంట మండల అధికారుల ఫోనX నెంబర్లు

తహసీల్దార్	-9000101476
ఎంపీడీఓ	- 8008901051
ఈఓ పీఆర్‌డీ	-8008366833
మెడికల్ ఆఫీసర్	-9494017618
ఎంఈఓ	- 7702775334
వీఏఎస్	-7702771368
ఏఓ	-7288894322
ఏఈఆర్‌డబ్ల్యూఎస్	9440588033
ఏఈ పీఆర్	-9515384477
ఏఈ ఎలక్ట్రిసిటీ	-9440813446
ఎస్ఐ	- 9490619618
ఏపీఎం(ఐకేపీ)	- 8790990647
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9603699379
ఎంసీఓ	- 9441627173
ఏపీఓ(ఈజీఎస్)	- 7095505265
వార్డనX బీసీ హాస్టల్	9494269391
వార్డనX ఎస్సీ హాస్టల్	9908532492
ఎస్ఓ(కేసీబీవీ)	- 8985728607

సినిమా గైడ్



రాఘవేంద్ర : ఎంసీఏ

'బహుజనుల ఐక్యతే టీమాస్ లక్ష్యం'

భూత్పూర్, జనవరి 2: దళిత బహుజనులను ఐక్యం చేయడమే టీమాస్ లక్ష్యమని రిటైర్డ్ లెక్చరర్ గులామ్‌జేస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టీమాస్ సమావేశాన్ని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వి.కురుమూర్తి అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన గులాబ్‌జేస్ మాట్లాడుతూ దేశంలో 93 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉన్నారని, 7 శాతం కలిగిన బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియులు రాజ్యాధికారంలో ఉన్నారని అత్యధిక జనాభా కలిగిన దళిత బహుజనులు పాలితులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బహుజనులకు, బీసీ, మైనార్టీలకు పాలనాధికారం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి టీమాస్ నాయకులు నల్లవెల్లి కురుమూర్తి ప్రసంగిస్తూ టీమాస్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 10 వరకు గ్రామ సర్వేలు, కమిటీలు, మండల కమిటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల కేంద్రంలో జనవరి 16 నుంచి 19 వరకు నాలుగు రోజులు రిలే నిరాహార దీక్షలు, 14 , 15 తేదీల్లో టీమాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీమాస్ ఫోరం స్టిరింగ్ కమిటి సభ్యులు వి.కురుమూర్తి, మండల కన్వినర్ కేశమోని శ్రీనివాసులు, కో-కన్వీనర్ అంజి, రాములు, ఏ.శ్రీనివాసులు, కె.నరెందర్, యాదయ్య, బి.నర్సింహులు, యం.డి. హుసేనX , జి.రాములు, ఎరుకలి ముత్తయ్య, ఎం.వెంకట్, యండి.గౌస్, జనార్ధనX పాల్గొన్నారు.